www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 345 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday, March,29, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## ట్రంప్- మోదీ ఫోన్‌కాల్..

# మధ్యలో మస్క్..?

ఢిల్లీ,: ఇరాన్‌పై కొనసాగుతోన్న యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ ఇటీవల ఫోన్‌లో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు మాట్లాడుతుండగా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా ఈ ఫోన్‌కాల్‌లో జాయిన్ అయినట్లు సమాచా రం. అమెరికా అధికార వర్గాలు ఈ విషయం చెప్పిన ట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధం గురించి మోదీ-ట్రంప్ ప్రధానంగా చర్చించారు.

## మత సామరస్యానికి వేదిక

## మూసీని అడ్డుకుంటే శితాండవమే : సీఎం

# హైదరాబాద్ నగరం



- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం - మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సీఎం రేవంత్

**రంగారెడ్డి,మార్చి28: రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజె క్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండ లం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆల య నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకు స్థాపన చేశారు. కుటుంబ సమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.**



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యా నికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాల యాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చి దిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మా కున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు.




# నియామకాల్లో తీరని జాప్యం

### ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి - అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్,మార్చి28 : పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసు లను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు.

## బెట్టింగ్ ఊబిలో పడొద్దు..

# బతుకును ఛిద్రం చేసుకోవద్దు

### ఐపిఎల్ ప్రారంభంతో యువతకు సిపి సజ్జన్నార్



హైదరాబాద్, మార్చి28 : బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జ నార్ ట్విట్టర్ వేదికగా యువతను హెచ్చరించరు. ఐపీఎల్ సీజన్ మొదలవు తున్న తరుణంలో క్రికెట్ ను కేవలం క్రీడగా ఆస్వాదించాల ని, బెట్టింగ్ ఊబిలో పడి జీవితాల ను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించిన ప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వా ట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చింది. కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ మాత్రమే కాకుండా ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై మా ప్రత్యేక నిఘా ఉంటుందని సజ్జన్నార్ హెచ్చరించారు. బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దు. మీ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా మా వాట్సాప్ నంబర్ 94906 16555 కు సమాచారం ఇవ్వండని శనివారం వీడియో షేర్ చేశారు. క్రికెట్ అభిమానులకు ఐపీఎస్-2026 పండుగ మొదలైంది.




# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత

హైదరాబాద్, మార్చి 28 : దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గాఅందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికా హారం అందిస్తున్నాం.పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది.



## ఈ నెల 31న గణపతి

# లొంగుబాటు!

వరంగల్, మార్చి 28, : అ మావోయిస్టు అగ్రనేత గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతుంది. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ నేపాల్ లో ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టు నేతలు హతమయ్యారు. అనేక మంది అగ్ర నేతలు, తమ అనుచ రులు, ఆయుధాలతో సహా లొంగిపో యారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు లొంగుబాటు కోసం విధించిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అంటే ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది.అయితే ఇప్పటి వరకూ లొంగిపోయిన అగ్రనేతలు చాలా వరకూ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.




# యధావిధిగా టెన్త్ ఎగ్జామ్స్ : విద్యా కమిషన్

హైదరాబాద్, మార్చి 28, : తెలంగాణలో టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ జరుగు తున్న సమయంలో వచ్చే ఏడాది నుంచి వీటిని రద్దు చేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. తెలంగాణలో సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షలను రద్దు చేస్తున్నారనే వదంతులపై తెలంగాణ విద్యా కమిషన్ క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వ పరిశీలనలో అటువంటి ప్రతిపాద నేదీ లేదని ఎఇఅ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం 2026 విధాన పత్రాన్ని విడుదల చేసిన తర్వాత తెలంగాణలో 10 పరీక్షల రద్దుపై పుకార్లు మొదలయ్యాయి.

## అయోధ్య యజ్ఞశాలలో

# భారీ అగ్నిప్రమాదం..



అయోధ్యలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన మహా యజ్ఞశాలలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సరయూ నది తీరంలోని జమ్తూరా ఘాట్ వద్ద నిర్వహించిన శ్రీ లక్ష్మీనారాయణ మహాయజ్ఞంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. యజ్ఞం ముగిసిన మరుసటి రోజే ఈ ప్రమాదం జరగడం గమనార్హం. యజ్ఞశాలలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఒక ఎకరం విస్తీర్ణంలో వెదురు, గడ్డితో నిర్మించిన మండపం క్షణాల్లో కాలి బూడిదయింది. కాగా ప్రమాద సమయంలో యూపీ రవాణా మంత్రి దయాశంకర్ సింగ్, పలువురు ఉన్నతాధికారులు అక్కడే ఉన్నప్పటికీ అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఆరు అగ్నిమాపక యంత్రాలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. యజ్ఞ గుండంలోని నిప్పురవ్వలు ఎగిసి పడటం వల్లనే మండపానికి మంటలు అంటుకుని ప్రమాదం జరిగినట్లుతెలుస్తోంది. అయితే ఈ ప్రమాదంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి.

# ఇకపై మెట్రో.. ప్రభుత్వ సొత్తు..



**హైదరాబాద్,మార్చి,28:** హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యం తో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనం లోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టా త్మక ప్రణాళికలను సిద్ధం చేసింది.అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక,చట్టపరమైన అడ్డంకులు ఎదురవుతు న్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమ ంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్‌టీ . సంస్థ నుండి మెట్రో ఫేజ్-1ను'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసు కోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది. ఈ స్వాధీన ప్రక్రియ తో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్-2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్-2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ



ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శనివారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండల పరిధిలో గల జెడ్పీఎస్ఎస్,ఛాగల్ గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి,ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్షకు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి,ఇతర మౌలిక వసతులు, ఆరోగ్య శిబిరం వంటి వాటి గురించి ఆరా తీశారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



మల్దకల్మార్చి 28 ప్రజా దర్బార్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలశీ బిజ్వా రం గ్రామంలో నేడు డాక్టర్ వినయ్ న్యూరో హాస్పిటల్ గద్వాల వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పా టు చేయగా గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి ప్రారం భించారు. డాక్టర్ నందిమల్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వ హించి మందు లు అం దజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ.. పేద ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వ హించి ప్రజల ఆరోగ్యం పట్ల డాక్టర్ వినయ్ కుమార్ ఉచితంగా సేవ చేయడం పట్ల అభి నందించారు. ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రెన్న,గ్రామ పెద్దలు జిన్ను కృష్ణారెడ్డి, నాయకులు శుద్ధ వెంకటేశ్వర రెడ్డి, కొంకల గోకారన్న, సుభాన్, శ్రీనివాస్ గౌడ్, వడ్డే గోపాల్, రాజు కుమార్, భీమన్న, పెద్ద నారా యణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 28, ప్రజా దర్బార్: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని గ్రామ సర్పంచ్ సంకు లక్ష్మయ్య అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సొంత నిధులతో కొనుగోలు చేసిన క్రికెట్ కిట్ ను సర్పంచ్ యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ శారీరక దారుణ్యంతో పాటు క్రీడారంగంలో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామీణ యువతను క్రీడల్లో ముందుకు నడిపించేందుకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని, చదువుతోపాటు క్రీడలు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారాం,గ్రామ పరిపాలన అధికారి సంగమేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్, నాయకులు మంద బాల్ రాం,బంగ్లా ప్రవీన్,గపూర్, చాకలి రమేష్ కుమార్, యువకులు పాల్గొన్నారు.

## ఉసిరికపల్లి గ్రామంలో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

వట్పల్లి, మార్చి 28 (ప్రజా దర్బార్): వట్పల్లి మండల పరిధిలోని ఉ సిరికపల్లి గ్రామంలో ఆరోగ్య శాఖ ఌ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనరసింహ గారి చొరవతో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, యువత సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సీతారామస్వామి ఆలయంలో
# శ్రీరాములోరికి ఘన పట్టాభిషేకం

రామారెడ్డి, 28 మార్చి , ( ప్రజాదర్బార్ )రామారెడ్డి మండల కేంద్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం సీతారామస్వామి ఆలయంలో శ్రీరాములోరికి ఘనంగా పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించా రు. రామనవమి ఉత్సవాల సందర్భంగా జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పాల్గొని, భగవాన్ రాముడి దివ్య స్వరూపాన్ని ఆరాధించారు. ఆలయ ప్రాంగణం సమ్మేళన భక్తి సంగీతాలు, మంత్రోచ్చార ణలు, పంచవాడివస్త్రాలతో అలంకరించిన శోభ మంత్రోత్సవాల ముంగిట పొర్లిపోయింది. ఉదయం నుంచే భక్తుల ఉత్సాహం అందరినీ ఆకర్షించింది. కుటుంబాలు, యువకులు, మహిళలు ఆలయానికి చేరుకున్నారు. ప్రధాన పూజారులు, పండితులు దైవిక మంత్రాలతో శ్రీరాములోరిని స్నానోత్సర్గాలు, తామ్ర పట్టు, హారతులతో అలంకరించారు. పట్టా భిషేకం సమయంలో ఆలయం చుట్టూ ముగ్గు మనుమలు, దీపారాధనలు, వాయిద్యాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నాయి. పండితులు మాట్లాడుతూ, శ్రీరాముడు మన తెలుగు భూమి మార్గదర్శకుడు. ఈ పట్టాభిషేకం ద్వారా మనం అయోధ్య రామ మందిర పట్టా భిషేకాన్ని స్మరించుకుంటున్నాం. ధర్మం, న్యాయం, భక్తి మార్గాల్లో నడవాలని భగవాన్ రాముడు బోధిస్తున్నాడు. మన రామారెడ్డి మండలంలో ఇలాంటి ఉత్సవాలు గ్రామీణ ఐక్యతను పెంచుతా యి అని చెప్పారు. మరొక పండితుడు, రాములోరి దర్శనం పొందినవారికి జీవితంలో అడ్డంకులు తొలగి, సుఖశాంతులు కలుగుతాయని అన్నారు. ఈ ఉత్సవం మనల్ని మా సాంప్రదాయాల



వైపు మళ్లించింది అంటూ భక్తులను ప్రోత్సహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ రంగు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి మండల అధి కారులు, స్థానిక ప్రజలు అందరూ సహకరించారు. భక్తుల సౌకర్యం కోసం మంచినీటి వంటీ సౌకర్యా లు ఏర్పాటు చేశామని చెప్పారు. రామ నవమి ఉత్సవాలు మా మండలానికి గొప్ప గౌరవం అని తెలిపారు. కార్యక్రమం సాయంత్రం వరకు శ్రీరామ తారక రామానామ సంకీర్తనలు, భజనలతో గొప్ప ఉత్సాహంగా జరిగిందన్నారు. రామారెడ్డి మండ లంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంచుతున్నాయి. ఈ ఉత్సవం ద్వారా స్థానికులు తమ సాంప్రదాయా లను కాపాడుకుంటూ, రాముడి ఆదర్శాలను అను సరిస్తున్నారని చెప్పారు.

## రైతులు దళారులను ఆశ్రయించవద్దు. పటిష్టంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేస్తాం

### - ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి- ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలిఅకాల ,వడగండ్ల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి, మార్చి 28::( ప్రజాదర్బార్ )యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులనుఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి2,369నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4'45'466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు. రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్




కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారిదేవ్ కుమార్. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, ట్రాన్స్పోర్ట్ అధికారినీ. శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరపాలి, టిఆర్ఎస్ ప్రభుత్వంలో దగాపడ్డ ఆర్టీసీని పరిరక్షరించాలి,


### ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 28,:జగదీర్ గుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి కార్మికుల సమావేశం నిర్వహించారు ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మిక నాయకుడు ఎంఎ హమీద్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆంధ్ర పాలకులను ప్రభుత్వాన్ని ధిక్కరించి తెలంగాణ సాధనలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ సాధించి పెట్టిన ఆర్టీసీ కార్మికుల సేవలు మరిచి తెలంగాణ ఉద్యమ ద్రోహులతో గత పది సంవత్సరాలు కెసిఆర్ నిరంకుశత్వం పాలన కొనసాగిస్తూ ఉద్యమకారులను అణిచివేస్తూ తెలంగాణ ఆర్టీసీ జిహెచ్ఎంసి కార్మికుల సమ్మెను నిరంకుషత్వంగా ఉక్కు పాదం మోపి అనిచి వేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు కార్మికులు తగిన బుద్ధి చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలందరి న్యాయం చేకూర్చడానికి కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే హైకోర్టు ఆదేశాలను ఆర్టీసీల అమలు చేసి కార్మిక యూనియన్ ఎన్నికలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కార్మికుల వేతన ఆర్థిక లావాదేవీల డిమాండ్లను వెంటనే అమలుచేసి ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన కొనసాగించాలని కార్మికులు డిమాండ్ చేశారు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐ ఎన్ టి యు సి (ఆర్) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భూదాల అమర్ బాబు అడ్వైజర్ సంజీవరావు రిటైర్మెంట్ ఆర్టీసీ కార్మిక ుల సుధాకర్ ఆర్టీసీ కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ బూదాల అమర్ బాబు ఆర్టీసీ జేఏసీ ఉద్యమకారుడు రాజ రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి హైకోర్టు ఆర్డర్ను అమలు చేయాలని ఆర్టీసీ కార్మికుల యూనియన్ గుర్తింపు ఎన్నికలు ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చిస్తామని తీర్మానం చేశారు,

## అట్టహాసంగా శ్రీ రాముడు పట్టాభిషేక మహోత్సవం సీతారామచంద్ర స్వామికి 108 సువర్ణ పుష్పార్చన

హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మార్చ్ 28 (ప్రజాదర్బార్): అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం కార్యనిర్వాహణాధికారి కందల సుధాకర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శేషం వంశీధరచార్యుల పర్యవేక్షణలో పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు బ్రహ్మోత్సవాల భాగంగా ఉదయం 11 గంటలకు కళ్యాణ మండపంలో ఉత్సవ మూర్తులను అర్చకులు పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోత్సంగా అట్టహాసంగా పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు 108 సువర్ణ పుష్పాలతో అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సాయంత్రం ఐదు గంటలకు ప్రభుత్వోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు రాత్రి స్వామివారికి



శేష వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులకు సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు - నాచారం లో ముందస్తు అరెస్టు



- డిమాండ్ లు నెరవేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేటీఆర్ శనివారం అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడి కాకుండా నాచారం పోలీస్ లు నాచారం లో ఉన్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్ట్ చేసారు. అలాగే అసెంబ్లీ ముట్టడి కి బి ఆర్ టి యు పూర్తి మద్దతు తెలపడంతో బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ను ఇంట్లో అరెస్ట్ చేసి నాచారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నామని తెలిపారు.

## నిరుపేదలకు సొంతగూడును కల్పించేందుకు ప్రభుత్వం కృషి



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 28, ప్రజాదర్బార్:నిరుపేదలకు సొంతగూడును కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. శనివారం మద్నూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసి నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాలలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తుందన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తర్వాత జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, గ్రామ సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి,ఉప సర్పంచ్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, నాయకులు ఐయిల్వార్ రమేష్,హన్మంత్ యాదవ్,విఠల్ గురూజీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి మెగా వైద్య శిబిరం విజయవంతం



హుస్నాబాద్ మార్చి 28 ప్రజాధర్బార్ హుస్నాబాద్ మండల స్థాయి మెగా వైద్య శిబిరం మిర్జాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మీర్జాపూర్ గ్రామంలో శనివారం రోజున ప్రగతి ప్రణాళికలో బాగంగా హుస్నాబాద్ మండల స్థాయిలో మెగా వైద్య శిబిరం డాక్టర్ మైమున వైద్యాధికారిణి మిర్జాపూర్, మరియుజి జి హెచ్ సి సిద్దిపేట మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరు రకాల స్పెషలిస్ట్ సేవలను 180 మంది 17 గ్రామాల మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వినియోగించుకున్నారని అలా అన్నారు ఈ కార్యక్రమంలో డా॥శ్రీరామ్ మండల వైద్య అధికారి హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు మరియు వాలంటరీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గున్కుల్ పిఏసిఎస్ మహాజన సభ వాయిదా



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 28, ప్రజాదర్బార్: మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని గున్కుల్ పిఏసిఎస్ మహాజన సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మురళీధర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మహాజన సభ సమావేశంలో సభ్యుల కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు సిఈఓ రాములు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ యాసంగి సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచుల పై మంత్రి వివక్ష..!

## సీసీ రోడ్ల మంజూరులో జాప్యం చేస్తున్న ప్రభుత్వం

### గ్రామాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి.

### భూక్యా కృష్ణ నాయక్, అక్కన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు.

హుస్నాబాద్, మార్చి 28 ప్రజాదర్బార్. బిఆర్ఎస్ సర్పంచుల పై స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ వివక్షత చూపుతున్నారని గ్రామాల అభివృద్ధికి సహకరించడం లేదని అక్కన్నపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కన్నపేటలో శనివారం సర్పంచుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేము కూడా హుస్నాబాద్ నియోజకవర్గంలో నే ఉన్నామని బిఅర్ఎస్ మద్దతుతో గెలిస్తే మాపై ఎందుకింత వివక్ష చూపుతున్నారో తెలియదని గ్రామాల అభివృద్ధికి అధికారులు సైతం సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈజీఎస్ వర్క్ లో భాగంగా సీసీ రోడ్ల మంజూరు విషయంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు ఉన్న గ్రామాలలోనే సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, బిఆర్ఎస్ మద్దతు సర్పంచులు లు గా ఉన్న అక్కన్నపేట మండలం లోని గ్రామాలైన మైసమ్మ వాగు తండా, జనగామ. కట్కూరు, కపూర్ నాయక్ తండ. గోవర్ధనగిరి గ్రామాలకు అసలు సిసి రోడ్లనే మంజూరు చేయలేదని. ఈ గ్రామాలకి ఎందుకు మంజూరు చేయలేదని ఆయన ప్రశ్నించారు. మంత్రి ని మేము అడుగుచున్నాము .మా గ్రామాలలో కూడా ఈజీఎస్ వర్కు నడుస్తుంది కదా? మేము కూడా సర్పంచ్ గా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రత్యక్ష ఓట్ల ద్వారానే గెలిచాము కదా?. మా గ్రామాలల్లో కూడా అభివృద్ధి జరగాలి కదా? అని మంత్రి ని అడుగుతున్నామని అన్నారు రేగొండ, మల్చేరు తండా. గ్రామాలకి సీసి రోడ్లను మంజూరు చేసినప్పటికీ ఈ గ్రామాలకు సంబంధించిన సర్పంచ్లను బిల్లుల ను జనరేట్ చేసే విషయంలో




అధికారులు నానా ఇబ్బందులు ఎందుకు పెడుతున్నారని మేము ప్రశ్నిస్తున్నామని,వెంటనే మా గ్రామాలకు కూడా సిసి రోడ్లను మంజూరు చేయాలనిప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకవేళ ఈజీఎస్ వర్క్ కింద సిసి రోడ్లు మంజూరు చెయ్యకపోతే అందరు కలిసి సుమారు వేయి మందితో హుస్నాబాదులోని మంత్రి క్యాంప్ ఆఫీస్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలకి సమాన దృష్టితో చూసి సమాన అభివృద్ధి పనులను కేటాయించాలని మేము కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అక్కన్న పేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ గ్రామం మైసమ్మ వాగు తండా,జనగామ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్ , రేగొండ సర్పంచ్ ఓనేష్, మలిచేరు తండ సర్పంచ్ మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు:- ఆశా వర్కర్ల యూనియన్,



అయిజ మార్చి 28 (ప్రజా దర్బార్) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు తలపెట్టిన 'చలో అసెంబ్లీ' తలపెట్టారు ,హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమైన ఆశా వర్కర్లను పోలీసులు శనివారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఐజ మండలం నుండి భారీ సంఖ్యలో ఆశా వర్కర్లు హైదరాబాద్‌కు తరలివెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అయితే, ఈ పర్యటనను భగ్నం చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు అర్ధరాత్రి నుంచే రంగంలోకి దిగారు. పలువురు యూనియన్ నాయకురాళ్ల ఇళ్ల వద్ద నిఘా ఉంచడంతో ఆశ వర్కర్ల నాయకురాలను అరెస్టు చేశారు, పోలీస్ స్టేషన్ వద్ద భారీ నిరసన అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆశా వర్కర్లు ఐజ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిక్స్డ వేతనాలను పెంచాలని,ఎన్నికల హామీ ప్రకారం నెలకు రూ. 18,000 కనీస వేతనం తక్షణమే అమలు చేయాలని బకాయిల వెంటనే విడుదల చేయాలని,నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని,ఆశా వర్కర్లకు పీఎఫ్ (గ్రాఫీ), ఈఎస్ఐ (జూ×) సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు, అనంతరం "నాయబద్ధంగా, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తోంది. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని అన్నారు,

# హెల్మెట్ ధరించి ప్రమాదాలలో రక్షణ పొందండి:కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి




కోదాడ,మార్చి28(ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణంలో కోదాడ పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ వినియోగం పై శనివారం అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగినది. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని కోదాడ సబ్ డివిజనల్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ తో కలిసి ప్రారంభించారు. ర్యాలీ ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి రంగా థియేటర్ క్రాస్ రోడ్డు వరకు నిర్వహించి స్థానిక ప్రజలకు, వాహనదారులకు, స్థానిక వ్యాపారులకు హెల్మెట్ వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ర్యాలీ నందు పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పౌరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. ప్రతి పౌరుడు, ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షిత ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల, జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు. వాహనదారులు వాహనాలు నిదానంగా నడపాలని అన్నారు. ఈ ర్యాలీ నందు ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పట్టణ ఎస్ఐ సుధీర్,పోలీసు సిబ్బంది, స్థానిక పౌరులు పాల్గొన్నారు.

# హోటళ్లకు "గ్యాస్" కష్టాలు

### - గ్యాస్ సరఫరా లేక మూతపడ్డ హోటళ్లు. - కట్టెలు, బొగ్గు పొయ్యిలతో నడిపిస్తున్న హోటళ్లు.- అధికారుల ఆదేశాలు మాటలకే పరిమితం. జోరుగా కొనసాగుతున్న బ్లాక్ మార్కెట్ దందా.






ప్రజాదర్బార్, యాచారం, మార్చి 28: యుద్ధం కారణంగా రాష్ట్రంలో గ్యాస్ సరఫరా సరిగ్గా లేకపోవడంతో హోటళ్లు మొత్తం మూతపడే పరిస్థితి ఏర్పడింది. రోడ్లపై వ్యాపారాలు చేసుకునే హోటళ్లకు వాణిజ్య గ్యాస్ సరఫరా లేకపోవడంతో ఇప్పటికే చాలా వరకు హోటళ్లు మూతపడ్డాయి. ప్రత్యామ్నాయంగా హోటల్ వ్యాపారస్తులు పూర్వకాలం గుర్తుచేస్తూ కట్టెలు, బొగ్గు పొయ్యిలతో తమ వ్యాపారాలను నడిపించే పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు అధికారులు గ్యాస్ కొరత లేదంటూ వ్యాపారస్తులందరికీ వాణిజ్య సిలిండర్లను సరఫరా చేస్తామని చెప్పుకొస్తున్నారు కానీ వారి ఆదేశాలు మాటల వరకే పరిమితమయ్యాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. రాష్ట్రంలో వాణిజ్య సిలిండర్ల సరఫరా చేసే గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు జోరుగా బ్లాక్ మార్కెట్ దందాను కొనసాగిస్తున్నారు. తమకు వాణిజ్య సిలిండర్లు సరఫరా చేయడం లేదని అధికారుల ఆదేశాలు కేవలం మాటలవరకేనని చెప్పకనే చెబుతున్నారు. వారు తమ ఏజెన్సీకి గ్యాస్ సరఫరా చేస్తే తప్పకుండా అందరికీ అందిస్తామని అంటున్నారు. కానీ ఉన్నతాధికారులు మాత్రం రాష్ట్రంలో గ్యాస్ కు కొరత లేదని ప్రతి సరఫరా చేస్తామని చెప్పుకొస్తున్నారు. గ్యాస్ సరఫరా లేకపోవడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతో పాటు చాలాచోట్ల హోటళ్లు మూతపడ్డాయి. కొన్ని ప్రాంతాలలో డొమెస్టిక్ సిలిండర్లను 1800 నుండి 2200 వరకు, కమర్షియల్ సిలిండర్లను 3 వేల నుండి 3500 వరకు బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా కానీ అధికారులు తమకేమీ తెలియదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఎందుకంటే గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల నుండి అధికారులకు అందాల్సిన ముడుపులు భారీగా అందుతున్నాయి కాబట్టే వారు ఈ తతంగమంతా తమకు తెలిసిన తెలియదన్నట్టుగానే చూస్తూ ఉండిపోయారు. కావున ఉన్నత అధికారులు స్పందించి వాణిజ్య సిలిండర్లను గతంలో లాగా కాకున్న కనీసం వారానికి రెండు లేదా మూడు సిలిండర్లను అయినా యధావిధిగా బ్లాక్ మార్కెట్ ధరకు కాకుండా ఏజెన్సీ ధరకే సరఫరా చేయాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.



# తెలుగు కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా



ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,జ్యోతిష్య పండితులు,సామాజిక కవి, రచయిత డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ రచించి, ప్రచురించిన శ్రీ పరాభవ నామ సంవత్సర సత్సాంప్రదాయక ఉగాది తెలుగు కాలసూచిక (క్యాలెండర్)ని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ వైదిక విజ్ఞానాన్ని,ఋషి పరంపరాగతమైన సనాతన సాంప్రదాయాలను,స్వచ్ఛమైన తెలుగు సంస్కృతులను పరిరక్షిస్తూ భావితరాలకు పదిలంగా అందించాలని కాంక్షతో,ధర్మ ప్రచారంలో తన కర్తవ్యంగా తిథి వార నక్షత్ర వర్జ దుర్ముహూర్త అమృత ఘడియలు,మాస లగ్న చక్ర సహితంగా శుభ ముహూర్తాలు,పర్వదినాలు, విక్రమ కలి శాలివాహనాది వివిధ శఖ సూచికలతో, ఋషులు,దేవతలు, ఆచార్యులు,వైదిక శాస్త్రజ్ఞులు, చారిత్రక పురుషుల చిత్రాలతో అద్భుతమైన రీతిలో సత్సాంప్రదాయక ఉగాది తెలుగు కాలసూచి నిర్మించి, స్వీయ ఖర్చులతో ముద్రించి, జిల్లా వ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేస్తున్న మోహనకృష్ణ భార్గవ ని అభినందించారు..మోహనకృష్ణ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తెలుగు కాలసూచి ప్రచురిస్తున్నట్లు తెలిపారు. ఈ కాలసూచి యావత్ తెలుగు రాష్ట్రాలలో గొప్ప గుర్తింపు పొందినదని, ప్రతీనెల అంతర్జాల మాధ్యమంగా లక్షలాది మందికి చేరువ అవుతుందని, ఇటువంటి ఏకైక సత్సాంప్రదాయక కాలసూచిని నిర్మించి ప్రచురిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణలో మున్సిపల్ వైస్ చైర్మెన్ భూష పర్వతాలు, సీనియర్ నాయకులు గజ్జెల నర్సిరెడ్డి,సురేష్ రెడ్డి, సేవెల్లి మధు,జక్క ఉపేందర్ రెడ్డి, కళ్లెం నాగరాజు,సాయిసుజీత్, తదితరులు పాల్గొన్నారు.

# 30 న జరిగే ఉపాధి కూలీల ధర్నాను జయప్రదం చేయండి :సిపిఎం డిమాండ్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా దర్బార్ ): విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని, ఉపాధి కూలీల కు పెండింగ్ లో ఉన్న 2 నెలల కూలీలను వెంటనే ఇవ్వా లని డిమాండ్ చేస్తూ ఈ నెల 30 న జరిగే ధర్నాకు ఉపా ధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయా లని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహా కూలీ లకు పిలుపు ఇచ్చారు. నేడు గద్వాల మండ లంలోని శెట్టి అత్కుర్, సంఘాల గ్రామాలలోని ఉపాధి కూలీలను కలిసి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఉపాధి కూలీ లకు ఉన్న చట్టబద్ధ పనిని రద్దు చేసి, కోరలు లేని వీబీజీ రామ్ జీ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. గ్రామీణ పేదలు, వ్యవ సాయ కూలీలు, నిరు ద్యోగ యువత ఉపాధి హామీ చట్టం ద్వారా కనీస ఉపా ధి పొంది తమ జీవితాలను నిలబెట్టుకుంటున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం పేదల నోటి కాడి కుడు లాగేయ డానికి ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి నిధులను తగ్గిం చిందని విమర్శించారు. రా ష్ట్రాలపై భారం మోపి గ్రామీ ణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నదని, పేదలకు అన్యా యం చేసే ఈ బిల్లు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే శెట్టి అత్కుర్ సంఘాల గ్రామాలలోని ఉపాధి కూలీలకు 2 నెలల కూలీలు పెండింగ్లో ఉన్నా యని, పని ప్రదేశాలలో సైతం ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కూలీలు గ్రామం నుండి రెండు కిలోమీటర్ల మేర నడు చుకుంటూ వెళ్తున్నప్పటికీ ఎటువంటి ప్రయాణ భత్యం చెల్లించడం లేదన్నారు. కూలీలకు నెలల తరబడి డబ్బు లు ఇవ్వక పోతే ఏ విధంగా పనిచేస్తారని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు ఉద్దేశపూర్వకంగానే ఉపాధి పనికి సరిపడ నిధుల కేటాయిం చకుండా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. కొంతమంది కూలీలకు ఫోటో క్యాప్చర్ రావడం లేద ని ,దీనివల్ల కూలీలు పనిచేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం భూమిలేని కూలీలకు 12,000 ఇస్తామని చెప్పి, అమలు చేయడం లేదన్నారు. ఉపాధి కూలీల సమ స్యల పరిష్కారం కోసం ఈ నెల 30 తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు జిల్లాలోని ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనే యులు, ఉపాధి కూలీలు సవారన్న, చిన్న హనుమంతు, రాజయ్య, సునీత, లక్ష్మి, జయమ్మ, మహేశ్వరి, యశోద, మహేష్, రాజేశ్వరి, రాము తదితరులు పాల్గొన్నారు

# పేదవారికి ఇందిరమ్మ ఇల్లు

## వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్

రంగారెడ్డి 28 మార్చి (ప్రజాదర్బార్):– రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ స్పష్టం చేశారు. శనివారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెల్జర్ల గ్రామంలో తుర్పటి లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేశారు. ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని సర్పంచ్ బాబు నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య,ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జాంగారి రవి, కటికెల మంగమ్మ తిరుపతి యాదవ్ ,వార్డు సభ్యులు వెంకటయ్య, కావాలి లక్ష్మ య్య,తుప్పరీ రమేష్, తుప్పరి వనజ కుమార్, వడ్ల అనిత ఆచరీ, రవి నాయక్, ప్రవళిక మహేష్ యాదవ్ ,కాంగ్రెస్



పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, నేతలు కావాలి యాదయ్య, అనిమి బాలరాజు గౌడ్ ,కావాలి చిన్న నర్సింహులు,కెవిఎం, తుప్పారి కుమార్,తూప్పరి రమేష్, తూర్పటి శ్రీశైలం, తుర్పటి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో డయాలసిస్ సేవలు పునఃప్రారంభం

## చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి

### విద్యుత్ సమస్యకు చెక్ -- ?50 వేల విరాళం



చేవెళ్ల, మార్చి 28(ప్రజాదర్బార్ ): చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోయిన డయాలసిస్ సేవలను 24 గంటల్లో పునఃప్రారంభించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి ఆమె శనివారం ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో ప్రస్తుతం సుమారు 30 మంది రోగులు డయాలసిస్‌పై ఆధారపడుతున్నారని వారు తెలిపారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం నేపథ్యంలో పటాన్‌చెరు, శంషాబాద్, వికారాబాద్ కేంద్రాలకు రోగులను తరలించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. రాత్రి వేళల్లో డయాలసిస్ చేయించుకుని తిరిగి ఇంటికి చేరుకోవడం కష్టమవుతోందని పేర్కొన్నారు. ఆర్ఎఫ్టీ పరీక్షలు నెలరోజులుగా నిలిచిపోవడంతో ప్రైవేట్ కేంద్రాల్లో ఒక్కోసారి రూ.2 వేల వరకు ఖర్చు అవుతోందని రోగులు తెలిపారు. కొత్త రోగులకు అవసరమైన పిస్టులా ఏర్పాటుకు నెఫ్రాలజిస్టు అవసరమని కోరారు. సమస్యలపై స్పందించిన చైర్‌పర్సన్ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డా. రాజేంద్రప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినప్పటికీ కేబుల్ దెబ్బతినడం తో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఆయన తెలిపారు. వెంటనే కేబుల్ మార్పు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పనుల కోసం అవసరమైన వ్యయాన్ని తాను భరిస్తానని ప్రకటించిన ఆమె, వెంటనే రూ.50 వేల నగదును అందజేశారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించి డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శిరీష, తేజశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలను పకడ్బం దీగా నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా దర్బార్ ): గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య, విశ్వభారతి పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పదవ తరగతి పబ్లిక్ పరీ క్షల కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వ హణ విధానం, విద్యార్థుల హాజరు, తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు, మౌలిక వసతుల ఏర్పా ట్ల ను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతిం చరాదని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కా ర్ట్‌తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం జవాబు పత్రాలను స్థానిక తపాలా కార్యాలయంలో డిపాజిట్ చేయాలన్నారు. అనం తరం అదనపు కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని కొన్ని తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. ఈ పర్యట నలో జిల్లా విద్యాశాఖ పరీక్షల అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ అవర్ ను పాటించండి, విద్యుత్ ను పొదుపు చేయండిూమండల విద్యాశాఖ అధికారి....




అన్నపురెడ్డిపల్లి, మర్చి 28 (ప్రజాదర్బార్ ) అశ్వరావు పేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంటగ్రామం లో ఉన్నత పాఠశాల లొ శనివారం ఎర్త్ అవర్ పాటించారు. ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు తరగతి గదులలో గల ఫ్యాన్లు, లైట్స్, ఆఫీస్ లొ కంప్యూటర్ లను ఆపివేశారు. ఉపాధ్యాయులు సునందరెడ్డి, పద్మ, మోతిలాల్, భూమి గంట పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ ఈ రోజు రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు విధ్యుత్ ను ఆపివేసి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబురావు, బాలు, వసంత, సుశీల, జయరాం, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎర్త్ అవర్ ఉద్యమం 2007లో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ప్రారంభమైంది. వాతావరణ మార్పులు మరియు పర్యావరణంపై వాటి ప్రభావం గురించి అవగాహన పెంచడానికి, ప్రజలు ఒక గంట పాటు తమ ఇంటి లైట్లను ఆపివేయమని ప్రోత్సహించడం కేవలం సిడ్నీలోనే 22 లక్షల మందికి పైగా ప్రజలు ఇందులో పాల్గొన్నారు. 2008 నాటికి ఎర్త్ అవర్ ప్రపంచవ్యాప్తమైంది, సుమారు 35 దేశాలు ఇందులో భాగస్వాములయ్యాయి. అప్పటి నుండి, ప్రతి సంవత్సరం మార్చి నెల చివరి శనివారం నాడు దీనిని ఒక వార్షిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. నేడు, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు పాల్గొనే అతిపెద్ద పర్యావరణ ఉద్యమాలలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ ఉద్యమం కేవలం లైట్లు ఆర్పడానికే పరిమితం కాకుండా.. మొక్కలు నాటడం, క్యాండిల్ లైట్ ప్రదర్శనలు మరియు ఇతర పర్యావరణ ప్రచారాల వంటి కార్యక్రమాలకు కూడా విస్తరించింది. భూమిని రక్షించుకోవాల్సిన ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు వాతావరణ మార్పులపై పోరాడటానికి ప్రజలను ప్రేరేపించడమే దీని లక్ష్యం. (వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్) 2008 నుండి ఈ ఉద్యమంలో కీలక భాగస్వామిగా ఉంటూ, ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోంది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేసిన సంగెం పోలీసులు




సంగెం ప్రజాదర్బార్ మార్చి 28.రోడ్డు ప్రమాదాలు జరగకుండా మంచి ఆలోచనతో సంగెం పోలీసుల బృందం వినూత్నంగా ఆలోచిస్తూ పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన సైన్ బోర్డులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సైన్ బోర్డులను డీసీపీ అంకిత్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. ఏసీపీ వెంకటేశ్, సీఐ రాజగోపాల్, ఎస్సై వంశీ కృష్ణ కార్యక్రమంలో పాల్గొని సైన్ బోర్డుల ప్రాముఖ్యతను వివరించారు. రోడ్లపై ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ బోర్డులను రూపొందించామని తెలిపారు. ఈ సైన్ బోర్డులు వాహనదారులకు హెచ్చరికలు, సూచనలు ఇస్తూ అప్రమత్తం చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా వేగ నియంత్రణ, మలుపులు, ప్రమాదకర ప్రాంతాల వద్ద వీటి ఉపయోగం ఎంతో ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇకపోతే, ఇంతకుముందు పోలీసులు ప్రవేశపెట్టిన 3డీ వెహికల్ నమూనా కూడా మంచి స్పందన పొందింది. దానివల్ల వాహనదారులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలను నివారిస్తున్నారని తెలిపారు. ఈ వినూత్న చర్యలను చూసిన వాహనదారులు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పోలీసులు తెలిపారు.

# దోపిడీదారుల చీకటి రాజ్యాన్ని

# గన్నులతో కాదు పెన్నులతో జయించాలి ....!!

### - రక్తపాతంతో కాదు రాజ్యాంగ స్ఫూర్తితో యుద్ధం చేయాలి- అక్రమార్కులను ఆయుధాలతో కాదు అక్షరంతో అంతమొందించాలి- గన్నులతో పోరాడి ప్రాణార్పణం చేయడం కాదు-పెన్నుల పోరాడి చైతన్య పదములో రాజ్యం సాధించాలి..

ప్రజాదర్బార్,మోతె, మార్చి 28 :నేడు భారతదేశంలో ఉన్న అసమానతలు అవమానాలు పేదరికం అమాయక ప్రజల జీవితాలతో ఆటలాడుతుంది. సమానత్వం కోసం పోరాడెది ఒకరైతే!. అసమానతల కోసం పోరాడెది మరొకరు. పేదరికం జయించడానికి పోరాడెది ఒకరైతే!. పెత్తందారుల పారిశ్రామిక వేతల బానిస సంకెళ్ల ను తెంచుకొనడానికి పోరాడెది మరొకరు. తమ హక్కుల కోసం తమ భూమి కోసం పోరాడెది ఒకరైతే.! ఆత్మగౌరవం కోసం సమాజంలో సమానత్వం కోసం పోరాడెది మరొకరు. ఆకలి మంటతో అన్యాయాన్ని ఎదిరించుటకు ఆయుధాన్ని పట్టి బ్రతుకు పోరాటంలో తూటాలకు బలై బ్రతుకు జీవులు అమరులవుతుంటే. అగ్ర మానవులు అక్షరాన్ని దాచుకొని భక్తి పేరుతో భారతాన్ని అమ్ముతున్నాడు. మోసాల పేరుతో పాపాలు చేస్తూ పేదల బ్రతుకులను చితిమంటల్లో తగలబెడుతున్నారు. అక్షరం తెలియని నా ప్రజలు అమరులు అవుతున్నారు. ఆయుధాలు పట్టి అడవి బాటను పట్టిన వారు కొందరైతే. కాగితము పట్టి కలము పట్టి కులాలను చైతన్యపరిచి హక్కుల కోసం నిలదించేవారు మరికొందరు. ఇలాదేశంలో అక్షరము ఆయుధము అనే రెండు ఉద్యమాలు దేశంలో ఉన్న పేద ప్రజల అభ్యున్నతి కోసం సామాన్యుల అసమానతల కోసం దీనుల కోసం అభాగ్యుల కోసం అంటరాని వారి కోసం భూమికోసం భుక్తి కోసం ఉద్యమిస్తూనే ఉన్నారు. ఆయుధంతో చేసే ఉద్యమంలో రక్తం చిందుతూనే ఉంది. రక్తపాతం ఏరులై పారుతూనే ఉంది. ఈ రక్తపాతానికి కారకులు ఎవరు అని ప్రశ్నిస్తే? బలహీనుణ్ణి బలవంతుడు వేధించినప్పుడు పేదవారిని ధనవంతులు బానిసలుగా చేసుకొని అణచివేసినప్పుడు ఉద్వేగానికి లోనైన బానిస వర్గం భూస్వామి చిత్రహింసలను ఒక్కొక్కటిగా లెక్కపెట్టి ఆ లెక్కలో నుంచి తిరుగుబాటు రగులుకొని అది గన్నై ఫిరంగిఐ తుపాకీ ఐ రక్తపు యుద్ధాన్ని సృష్టించింది. అని చెప్పవచ్చు. భూస్వామి నిరంకుశత్వాన్ని అన్యాయాన్ని ఎదుర్కొనే వాడిగా బానిస తిరుగుబాటు చేసి సమానత్వాన్ని కోరుకునే యుద్ధమయింది ఉద్యమమైంది. ఆ యుద్ధానికి కారకులెవరో ఇప్పుడు అర్థమైంది. పేదలను బానిసలుగా మార్చి వారిని దోచుకుంటున్న ఆ భూస్వామే అని. నాడు ఆ భూస్వామే రూపం మార్చుకొని కార్పోరేటు శక్తి ఐ తన ధనముతో అధికారానికి వచ్చి అధికార బలముతో పేదల కోసం సామాన్యుల సమానత్వం కోసం పోరాడే ఆ యుద్ధ వీరులను వేటాడి వేటాడి చంపుతుంటే. న్యాయం సంత వీధుల్లో అమ్ముడు పోతుంది ధర్మం ఉరికంబానికి వేలాడుతుంది. చట్టం కనులకు గంతలు కట్టుకుంది. మరి పేదవాడు సామాన్యుడు బ్రతికేదెలా ఈ దేశంలో అంటే. మొదటి ఉద్యమ బాట ద్వారా లక్షయాలను చేరలేమని ఈ నా ప్రజలు ఎన్నడూ గమనిస్తారు. అందుకే రెండో ఉద్యమ బాట అయిన పెన్నుల ఉద్యమంతో గనులను పెన్నులుగా మార్చుకొని ఆకలిని అక్షరంగా మార్చుకొని అంబేద్కరయ్యా ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాలి. చదువుని ఆయుధంగా చేసుకొని సమరాన్ని కొనసాగించాలి. ఓటుని బ్రహ్మాస్త్రంగా మలచుకొని అణచివేయబడుతున్న కులాలన్నీ ఒక్కటై ఆకాశాన్ని ఇలా దించే రాజ్యాధికారాన్ని సాధించి సమ సమాజ స్థాపన చేసి భూస్వాముల కోరలను పీకి పెట్టుబడిదారీ వ్యవస్థను కుప్పకూల్చి దోపిడీ దొంగల మధమత్సర్యములను అణచివేసి రాజ్యంలో పేదరిక నిర్మూలన సమానత్వం సమగ్ర అభివృద్ధి సంపద పరిరక్షణ సంపూర్ణ హక్కులు ఆరోగ్యం,అక్షరం ప్రతి మనిషికి ప్రతి జాతికి సమానంగా అందించవచ్చునని సామాజిక న్యాయాన్ని అమలు చేయవచ్చునని ఇకనైనా తెలుసుకొని రక్తంచిందకుండా రాజ్యము తెచ్చుకోవాలని ఈ నా హృదయావేశపు



రచన : వ్యాసం రచయిత- గట్టిగుండ్ల,రాము- జర్నలిస్టు

# నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాలు మరింత విస్తరించాలి

### పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ మార్చి 28: ప్రజాధర్భాగ ప్రతినిధి: నగర అభివృద్ధి తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పించాలని శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. శనివారం నిర్వహించిననిజామాబాద్ నగర పాలక సంస్థ తొలి బడ్జెట్ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు పాల్గొని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై కీలక సూచనలు చేశారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్‌లైట్లు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను వేగవంతం చేయాలని, ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నగరస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిజామాబాద్ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, బడ్జెట్లో ప్రతిబింబించే విధంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పారదర్శకతతో పనులు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్






జిల్లా ప్రతినిధి మార్చి 28( ప్రజా దర్బార్) శనివారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారం, భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమతుల ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నారులకు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ యాజమాన్యం ఆధీనంలో నడవాలి

హుస్నాబాద్ మార్చి 28 ప్రజా దర్బార్ ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం పరిధిలోనే నడవాలని ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఊరుకునేది లేదని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి అన్నారు హుస్నాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సుల విషయంలో కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని కార్మికుల సంక్షేమం కోసం వారి కుటుంబాల కోసం ఆర్టీసీ జేఏసీ అండగా ఉండి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఆర్టీసీ యాజమాన్యం తీసుకునే నిర్ణయాలు కార్మికులకు అనుగుణంగా ఉండాలె తప్ప వ్యతిరేకంగా ఉంటే సహించబోమని ఆయన అన్నారు. కరీంనగర్ టు డిపోలో ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులను పూర్తిగా యాజమాన్యం ఆధీనంలోనే నడవాలని ప్రైవేట్ సంస్థకు అప్పజెప్పాలనే అనాలోచిత ధోరణి మానుకోవాలని లేనిచో కరీంనగర్ టు డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులతోఈనెల 30న చేపట్టే భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ కే. కొమురయ్య కన్వీనర్ జే. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# లెంకలపల్లిలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘన ప్రారంభం



మర్రిగూడ మార్చి 28:ప్రజాదర్బార్ లెంకలపల్లి గ్రామంలో యువత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ మేతరి శంకర్ కలిసి రిబ్బన్ కట్ చేసి, ఆటను ప్రారంభిస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరమని, యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా పెరుగుతుందని తెలిపారు. అలాగే క్రీడలు యువతలో జట్టు భావన, క్రమశిక్షణ, పోటీ తత్వం వంటి లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడతాయని ఆయన అన్నారు. ఉప సర్పంచ్ మేతరి శంకర్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, క్రీడల ద్వారా గ్రామంలో ఐక్యత పెరుగుతుందని చెప్పారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న యూత్ సభ్యులను ఆయన అభినందించారు. గ్రామంలోని వివిధ జట్లు పాల్గొంటుండగా, మ్యాచ్‌లను వీక్షించేందుకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వార్డ్ సభ్యులు, క్రీడాకారులు, యూత్ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. క్రీడా మైదానం సందడిగా మారి, యువతలో ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, టోర్నమెంట్ మరిన్ని రోజులు ఆసక్తికరంగా కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు.

## చికెన్ వ్యాపారుల సమస్య
# పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



నాచారం, మార్చి 28(ప్రజాదర్బార్) చికెన్ వ్యాపారుల సమస్య లు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ ఓనర్స్ అసోసియేషన్ (ఉప్పల్ డివిజన్) ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా పెద్ద పెద్ద పౌల్ట్రీ వ్యాపారులు చికెన్ ధరలను నియంత్రిస్తూ చిన్న స్థాయి చికెన్ షాప్ యజమానులపై తీవ్ర ఆర్థిక ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. దీంతో చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూస్తూ, వేలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి, చిన్న వ్యాపారులను రక్షించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరుణ్ యాదవ్ అధ్యక్షుడు, శేఖర్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్, హుస్సేన్ ప్రధాన కార్యదర్శి, టిజు తామస్, కోశాధికారి, సిమ్ముల శ్రీపతిరెడ్డి, జాయింట్ సెక్రటరీ యం.డి. అబ్బాస్, కమిటీ సభ్యులు యం. శివకుమార్, జె. కర్ణజీ పాల్గొన్నారు.

## అష్ట గ్రామంలో అంగరంగ
# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు





ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 28(ప్రజా దర్బార్): అష్ట గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీరామాలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమై, రోజంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు శ్రీరాముని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిమయంగా సాగింది. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ దివ్య కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. సమీప గ్రామాల నుండి కూడా భారీగా భక్తులు హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. వేడుకలలో భాగంగా భజన మండళు ,, హరిదాసుల కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామమంతా విద్యుద్దీపాలతో అలంకరించడంతో పండుగ శోభ మరింత పెరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, వందలాది మంది పాల్గొని ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా రాత్రి 7 గంటలకు ఆదిలాబాద్ ఆర్కెస్ట్రా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. భక్తిగీతాలు, జానపద పాటలు, సినీ గీతాలతో కళాకారులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రధాన అర్చకులు సునీల్ గారు, అర్చకులు గంగా ప్రసాద్ గారు కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి , అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ , ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ ఆలయాన్ని భద్రాద్రి రామాలయం మాదిరిగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. భక్తులు అందరూ తరలి వచ్చి దర్శనం చేసుకునేలా ఆలయాన్ని మరింత విస్తరించి, అవసరమైన సౌకర్యాలను కల్పిస్తాము” అని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు అశోక్, సురుగుల పోశెట్టి, రమేష్ తదితరులు కార్యక్రమం నిర్వహణలో విశేషంగా కృషి చేశారు. మొత్తానికి, అష్ట గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలు భక్తి, సంప్రదాయం, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచి ముగిశాయి.

# విద్యుత్ అధికారులకు ఘన స్వాగతం: స్కూల్ తండా గ్రామంలో కొత్త డీటీ పాడ్ అమర్చి సర్పంచ్ సన్మానం



రామారెడ్డి, 28 మార్చి, ( ప్రజాదర్బార్ ) : రామారెడ్డి మండలం, స్కూల్ తండా: గ్రామ సభలో ఫిర్యాదు చేసిన వెంటనే చర్య తీసుకున్న విద్యుత్ విభాగ అధికారులకు స్కూల్ తండా గ్రామ పంచా యతీ తరపున ఘన సన్మానం జరిగిందని తెలిపా రు.రామారెడ్డి మండలం, స్కూల్ తండా గ్రామ పంచాయతీలో గత వారం జరిగిన గ్రామ సభలో ఓవర్‌లోడ్ సమస్య గురించి ఎలక్ట్రిషియన్ అధి కారులకు తెలియజేశారు. దాని తీవ్రతను గ్రహిం చిన అధికారులు వెంటనే చర్య తీసుకుని, నూతన డీటీ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫర్మర్) పాడ్‌ను అమ ర్చారు. ఈ త్వరిత చర్యకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచా యతీ తరపున సర్పంచ్ ఎలక్ట్రిషియన్ అధికా రులను గ్రామ ప్రజల సమక్షంలో సన్మానం చేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరా సాఫీగా ఉండేందుకు అధికారుల చేయి తీసుకున్నానని సర్పంచ్ అన్నా రు. ఈ రకమైన త్వరిత చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విభాగాల మధ్య మంచి సహకారానికి ఉదాహరణగా మారాయని స్థానికులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ రంజిత్, గంగావత్ నరేష్, కిషన్ కరోబార్, జవహర్ బాచు, శంకర్ తదిత రులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ బస్తీ హిందూసమ్మేళనం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక-ఏప్రిల్ 19 న హిందూ కార్యవర్గ సమావేశం.



ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 28: వీరపట్నం భగత్ సింగ్ బస్తి హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గం కమిటీని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహంకాళి దేవాలయం వద్ద భగత్ సింగ్ బస్తీ హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక జరిపారు. అధ్యక్షులుగా సమా మోహన్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా ఆముదల సందీప్, ఉపాధ్యక్షులుగా బొల్ల మహేందర్, గుంటి హరి, దివిటి మహేష్, హనుమంతు సుదర్శన్, కార్యదర్శులుగా బోల్ల కృష్ణ, నీళ్లం శివశంకర్, నీలం నవీన్, బోల్ల గణేష్, డా.ఎడ్ల యాదగిరి, కోశాధికారి మాదాసు శ్రీరాములు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా భోగవరపు రమేష్ మాట్లాడుతూ... ముందుగా నూతన ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో చేయబోవు కార్యక్రమాలు త్వరలో వెల్లడిస్తామని, ప్రతి హిందువును జాగృతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. ఏప్రిల్ 19 తేదీన హిందూ కార్యవర్గ సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వివిధ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన - గట్టుప్పల్ పోలీసుల హెచ్చరికలు

**-హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు తప్పనిసరి మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు-లిమోసాలపై జాగ్రత్తలు పాటించండి వేసవి కాలంలో అదనపు జాగ్రత్తలు అవసరం-ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట-ప్రజల భద్రతే లక్ష్యం -- అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసులు**





గట్టుప్పల్, మార్చి 28:ప్రజాదర్బార్ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని గట్టుప్పల్ ఎస్సై సంజీవ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాలు సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. హాలియా ప్రాంతంలో భార్యాభర్తలు ప్రాణాలు కోల్పోవడం, మునుగోడులో కానిస్టేబుల్ మరణం వంటి ఘటనలు నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు. ప్రమాదాల వెనుక ఉన్న ప్రధాన కారణాలు ఎస్సై విశ్లేషణ ప్రకారం, ఎక్కువ ప్రమాదాలు హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం వల్లే జరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం కారణంగా యువత హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం సాధారణమైందని అన్నారు. ఇది ప్రమాద సమయంలో తీవ్ర గాయాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. మహిళల భద్రతపై సూచనలు బైక్‌పై వెళ్తున్నప్పుడు మహిళలు చీరలు, చున్నీలు సడలుగా ఉంచడం వల్ల అవి చక్రాల్లో ఇరుక్కునే ప్రమాదం ఉందని, ఇది తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. కాబట్టి ప్రయాణ సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలివ్వడం చట్టపరమైన సమస్య మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వడం ప్రమాదకరమే కాక చట్టవిరుద్ధమని ఎస్సై స్పష్టం చేశారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి మీద కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. చిన్న వయస్సులో డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన విశ్లేషించారు. వేసవి కాలంలో అదనపు జాగ్రత్తలు వేసవి సెలవుల్లో పిల్లలు బావులు, చెరువులు వద్ద ఈత కొట్టడానికి వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమయంలో తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన రైతుబంధు నిధులు ఖాతాల్లో జమవుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని, వాట్సాప్‌లో వచ్చే అనుమానాస్పద ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేయవద్దని సూచించారు. స్పందించకుండా ఉండటం మంచిదని తెలిపారు. పోలీసుల అవగాహన కార్యక్రమాలు తెలంగాణ డీజీపీ, నల్గొండ ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భద్రతా చైతన్యం పెంచడం లక్ష్యమని చెప్పారు. సమాజ బాధ్యత ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్సై సంజీవ రెడ్డి పేర్కొన్నారు. తల్లిదండ్రులు, యువత, ప్రజా ప్రతినిధులు కలిసి బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడు మాత్రమే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అంజయ్య, కానిస్టేబుల్ సుదర్శన్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కనగల్ పోలీస్ స్టేషన్‌కు విజయలక్ష్మి ఫౌండేషన్ సహాయం పోలీసులకు అవసరమైన సౌకర్యాలపై దృష్టి పెట్టాలి -- ఎస్ఐ



కనగల్, మార్చి 28 (ప్రజాదర్బార్):సమాజ సేవలో ముందుండే విజయలక్ష్మి ఫౌండేషన్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. కనగల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఫౌండేషన్ సభ్యులు, వారి అభ్యర్థన మేరకు రెండు ఫ్యాన్స్‌ను అందజేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈ ఫ్యాన్స్ పోలీస్ సిబ్బందికి ఉపశమనం కలిగించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్న కార్యక్రమంలో కనగల్ ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం సేవలు అందించే పోలీస్ సిబ్బంది కోసం కనీస సౌకర్యాలు ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విధుల్లో భాగంగా రోజంతా పోలీస్ స్టేషన్‌లో ఉండే సిబ్బందికి ఇలాంటి ఫ్యాన్స్ ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తులు, సంస్థలు ఈ విధంగా ముందుకు వచ్చి సహాయం చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, విజయలక్ష్మి ఫౌండేషన్ వంటి సంస్థలు సమాజంలో మంచి మార్పుకు దోహదపడుతున్నాయని కొనియాడారు. ప్రజలకు సేవ చేసే పోలీస్ శాఖకు సహకారం అందించడం ద్వారా ఫౌండేషన్ తమ సామాజిక బాధ్యతను చక్కగా నిర్వర్తించిందని పేర్కొన్నారు. విజయలక్ష్మి పేరుతో రెండు సంవత్సరాల క్రితం స్థాపించబడిన ఈ ఫౌండేషన్, అప్పటి నుంచి నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. ముఖ్యంగా పేదలకు, అవసరమైన వారికి చిన్న చిన్న సహాయాలు అందిస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించుకుంది. కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసే సంస్థలకు తోడ్పాటు అందించడం తమ కర్తవ్యంగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమం చివరగా కనగల్ పోలీస్ సిబ్బంది ఫౌండేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని సంస్థలకు ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

# మిర్జాపూర్ లో ఘనంగా పెద్దమ్మ తల్లి సింహద్వారా రోహణం. పొన్నబోయిన శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు హుస్నాబాద్



హుస్నాబాద్, మార్చి 28 ప్రజాదర్బార్ హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ ల కులదేవత శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ సింహద్వార రోహణం దర్వాజాముహూర్తం (కడపపెట్టుట) ముదిరాజ్ కులస్తులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అందరూ ఇంటింటి నుండి బిందెడు నీళ్లు కొబ్బరికాయలు,కుంకుమ పసుపు,బచ్చాలు చేసుకొని డప్పు చప్పుళ్ళతో అమ్మవారి పూనకాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని సింహద్వారా రోహణం చేయడం జరిగిందని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు ,ఈ కార్యక్రమంలో రాములు,ఎల్లయ్య,యాదగిరి,సమ్మయ్య,వెంకటయ్య,మొగిలి, మల్లేష్ కృష్ణ,సురేష్,శ్రీను,రాజు, రమేష్,యాదగిరి,నారాయణ,రాకేష్ సర్పంచ్ సంపత్,రమణారెడ్డి,భూక్య తిరుపతి,మొండయ్య,రాంరెడ్డి గ్రామస్తులు కుల సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

Sunday, March,29, 2026

# రాజీమార్గంలో కేసులకు త్వరితగతిన పరిష్కారం

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి అన్నారు
## -కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో త్వరితగతిన పరిష్కారం అదాలత్




**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 28( ప్రజా దర్బార్):**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గద్వాల కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన ఈ ఏడాదికి సంబంధించిన మొదటి జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సామ్ కోషి, జస్టిస్ శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ మెగా లోక్ అదాలత్ ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలో 5345 కేసులు పరిష్కరించడం గర్వకారణమన్నారు. చిన్న చిన్న తగాదాలతో కోర్టుల వరకు వచ్చిన కక్షిదారులు తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ గొప్ప వేదికగా పేర్కొన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు సావధానంగా పరిష్కరించుకునేందుకు ఇరుపక్షాలు ముందుకు వస్తే కోర్టుల్లో కేసులు వేయా ల్సిన అవసరం రాదన్నారు. ఒకసారి కోర్టులో కేసు వేశారంటే పరిష్కారం కావడానికి కొన్ని నెలలు, సంవత్సరాలు అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం రాజమార్గం అని పేర్కొన్నారు. న్యాయవాదులు తమ కక్షిదారుల కేసులను త్వరగా పరిష్కరిస్తేనే ఎక్కువమంది ఆ లాయర్ల దగ్గరకు వస్తారని, ఏళ్ల తరబడి కేసులు పరిష్కారం కాకుంటే ప్రయోజనం లేదన్నారు. మనం ప్రస్తుతం 21వ శతాబ్దంలో ఉన్నామని, ఏ కక్షిదారుడు కూడా ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాలని కోరుకునే పరిస్థితి ప్రస్తుతం ఉండకూడదన్నారు. కక్షిదారులు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే తమ కేసుల పరిష్కా రానికి సంబంధిత న్యాయవాదులు సరైన దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వ హించే లోక్ అదాలత్ ద్వారా పెద్ద ఎత్తున కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.జస్టిస్ శ్రవణ్ కుమార్ మాట్లా డుతూ కక్షిదారులు చిన్న చిన్న తగాదాలతో కోర్టుల వరకు రావడంతో ఆయా న్యాయస్థానాల్లో పెద్ద ఎత్తున కేసులు పెండింగ్లో ఉంటున్నాయని, ఇరుపక్షాలు రాజీ మార్గంలో తమ కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గతంలో తమ తమ ప్రాంతాల్లోని పెద్దమ నుషుల సమక్షంలోనే చిన్న చిన్న తగాదాలను పరిష్కరించుకునేవారని, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం కానీ సమస్యలను కోర్టులో వేయడం జరిగేదన్నారు. ప్రస్తుతం చాలా మంది చిన్నపాటి తగాదాలతోనే న్యాయస్థానాలను ఆశ్రయించడం వలన ఆయా కేసులను పరిష్కరించుకునేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. న్యాయవా దులు, లా విద్యార్థులు కూడా లీగల్ హెయిర్ సెంటర్స్, లోక్ అదాలత్ ల ద్వారా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునే ందుకు సహకరించాలన్నారు. ఒకసారి ఇరుపక్షాలు తమ కేసులను రాజీమార్గంలో పరిష్క రించుకునేందుకు ముందుకు వస్తే తిరిగి అప్పీల్ కు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల కక్షిదారులకు రాజీమార్గంలో సత్వరమే న్యాయం జరుగుతున్నందున న్యాయ వాదులు పెద్ద ఎత్తున లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి



సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి మాట్లాడుతూ తెలిసో తెలియకో ప్రతి మనిషి ఏదో ఒక సందర్భంలో తప్పులు చేస్తుంటారని, ప్రశాంతంగా ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది కాబట్టి చిన్న పాటి తగాదాలకే ప్రజలు కోర్టుల దాకా రావలసిన అవసరం లేదన్నారు. కేసులు వేయడం వలన ఒక కోర్టులో తమకు న్యాయం జరగలేదనీ ఒక కక్షిదారుడు పై కోర్టుల దాకా వెళ్తుండడంతో సమయం, డబ్బులు వృధా అవుతాయన్నారు. ఇరుపక్షాలు రాజీమార్గంలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను వినియోగిం చుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లు విజయవంతం కావడానికి అడ్వకేట్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు శాఖ వారి సహకారం కీలకమైనదిగా ఆయన పేర్కొన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో మొత్తం 7846 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పెద్ద ఎత్తున కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పలు కేసులకు సంబంధించి రాజీ అయిన పలువురు కక్షిదారులకు హైకోర్టు న్యాయమూర్తులు అవార్డు కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు యంత్రాంగం, బార్ అసోసియేషన్, పలువురు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తులను, ఇతర అతిథులను శాలువా, పుష్ప గుచ్చాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులను ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పోలీస్ బెటాలియన్ వద్ద ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, బెటాలియన్ కమాండెంట్ జయరాజు, పలువురు జిల్లా న్యాయమూర్తులు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి లక్ష్మి, పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ కుమార్, గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, వివిధ జిల్లా న్యాయస్థానాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వినోదాచారి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, భవాని, రేచల్, ఇతర న్యాయవా దులు, పోలీస్ శాఖ అధికారులు, కక్షిదారులు, తదితరు లు పాల్గొన్నారు.

# ప్రతి రూపాయి పారదర్శక వినియోగమే లక్ష్యం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
## - 2026--27 తొలి కార్పొరేషన్ బడ్జెట్
## ప్రవేశపెట్టిన మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్




**మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా ధర్బార్ మార్చ్ 28:** మహబూబ్ నగర్ నగర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లియెన్నం శ్రీనివాస్ రెడ్డిలి స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను నగర మేయర్ లిశ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్‌లి ప్రవేశపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,




మహబూబ్ నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్‌గా మారిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కావడంతో దీన్ని సమర్థవంతంగా అమలు చేసి నగరానికి అద్భుతంగా అభివృద్ధి చేద్దాం అన్నారు. గతంలో బడ్జెట్‌లో ఉన్న లోటును దశలవారీగా భర్తీ చేయడానికి కృషి చేయాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, అందరి భాగస్వామ్యంతోనే సాధ్యం అని ఆయన పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆదాయ వనరులను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, పన్నుల వసూళ్లను పెంపొందించాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తి పన్నుల వసూళ్లు 100 శాతం జరిగితేనే ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి రూపాయి ఖర్చు పారదర్శకంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఎటువంటి దుర్వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థ



ఉండాలని, నిధులను సమర్థవంతంగా వినియోగిస్తేనే మహబూబ్ నగర్‌ను రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దవచ్చని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఐదు సంవత్సరాల పాటు మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు సేవ చేసే అవకాశం మీకు లభించిందని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. సభలో అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్కు ఘన స్వాగతం



**బూర్గంపహాడ్ ప్రజాదర్బార్, మార్చి 28:**భద్రాచలంలో శనివారం జరిగిన శ్రీరామ మహాపట్టాభిషేక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల హాజరయ్యారు. తొలుత ఆయన మండల పరిధిలోని సారపాకలో బీపీఎల్ స్కూల్లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్లో హెలీకాప్టర్లో దిగారు. రాష్ట్ర గవర్నర్కు వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్‌అజ్జు పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఐటీసీ గెస్ట్హౌస్కు చేరుకుని ఆ తర్వాత భద్రాచలంలో జరిగే శ్రీరామ మహాపట్టాభిషేకానికి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు పలువురు జిల్లా అధికార యంత్రాగం పాల్గొన్నారు.

## రాములోరి సేవలో యాదవ సంఘం





**బూర్గంపాడు ప్రజాదర్బార్ మార్చి 28**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం పట్టాభిషేకంసందర్భంగా సారపాక యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు పులిహోర ప్యాకెట్లు అందజేశారు. ప్రతి సంవత్సరం రాములవారి సేవలో భాగంగా పులిహోర పానకం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గల్లా నాగభూషయ్య, గల్లా సైదేశ్వర రావు, బండారు సత్యనారాయణ, వెంకట రామారావు, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం
# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## - ప్రజా ప్రభుత్వంతో సంక్షేమానికి కొత్త ఊపిరి
## - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా ధర్బార్ మార్చ్ 28:** రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి లిశ్రీ రేవంత్ రెడ్డి లి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్ నగర్ నియోజకవర్గం హన్వాడ మండలానికి చెందిన 84 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వారి గడప దగ్గరకు తీసుకువెళు _న్నామని చెప్పారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో పలు వ్యవస్థలు దెబ్బతిన్నాయని, అయినప్పటికీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు సంక్షేమం ఫలాలు అందిస్తోందన్నారు. గతంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యం జరిగిందని విమర్శిస్తూ, ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు.మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశామని, వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో అర్హత గల ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ప్రతి పంటకు పెట్టుబడి సహాయం అందిస్తూ, రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని, మీ ఆశీస్సులు




ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ పైన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు చెన్నయ్య, యాదిరెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్, రఘుపతి రెడ్డి, యాదయ్య గౌడ్, వెంకటయ్య, కేశవులు, వివిధ గ్రామాల సర్పంచులు బొట్టు శ్రీను, లింగం నాయక్, అచ్చెన్న, శ్రీను నాయక్, లోకేశ్, సత్యం నాయక్, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.


## నార్త్ సిటీ స్కూల్ లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు,




**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,28,** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి సూరారం లోని నార్త్ సిటీ స్కూల్ లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ స్కూల్ ఫౌండర్ రవీందర్ ముదిరాజ్ నార్త్ సిటీ స్కూల్ ప్రిన్సిపల్ కోల వెంకటేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నాయి పలు నృత్యాలతో అలరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదును కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో కోల శ్రీకాంత్ ముదిరాజ్, వినోద్, దయాకర్, శ్రీశైలం, ప్రవీణ్ రెడ్డి, శ్యాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను తనకి చేసిన అదనపు కలెక్టర్..

## - ప్రశాంతంగా పరీక్షలు రాయాలని
## విద్యార్థులకు సూచన



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి28:**ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా లోకల్ బాడీ అదనప కలెక్టర్, డీఈఓ రాజేశ్వర్ శనివారం తనిఖీ చేశారు. ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10 తరగతి ఏ,బి పరీక్ష సెంటర్ లను సందర్శించివిద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.పరీక్ష కేంద్రాల సి.ఎస్.రమణా రెడ్డి ని...మొత్తం ఎంత మంది విద్యార్థులు ,ఎన్ని పాఠశాలల నుండి ఈ సెంటర్ లకు వచ్చి రాస్తున్నారని అడిగి తెలుసుకున్నారు..ఇచ్చోడ , సిరికొండ మండలాల నుండి మొత్తం 17 పాఠశాలల నుండి 470 మంది విద్యార్థులు ఈ 2 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాస్తున్నారని సి.ఎస్.జిల్లా అడిషనల్ కలెక్టర్ కు తెలియజేశారు. పాఠశాలలో తగు ఏర్పాట్లు కల్పించాలని ప్రశాంతత వాతావరణ ఉందని సి.ఎస్.ను ఆయన అభినందించారు



.ఇందులో ఇచ్చోడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ,సెంటర్ ల సి.ఎస్.రమణా రెడ్డి లు ఉన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తతో వ్యవహరించాలి..

**- దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాల పై పోలీసుల పోరాటం.. - వారం రోజుల్లో జిల్లాలో 14 సైబర్ క్రైమ్ ఫిర్యాదుల నమోదు..**

**- మోసపోయిన వెంటనే 1930 కి సంప్రదించాలి. - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి28:**భారతదేశంలో సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా ఉన్నాయని, వాటిని అధిగమించాలంటే ప్రజలు ప్రతి ఒక్కరికి సైబర్ నేరాల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తత తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను తెలియజేశారు. ప్రస్తుతం ఆన్లైన్ ఆధారిత బ్యాంకు లావాదేవీలు కొనసాగుతున్న.. ఆధునిక భారతదేశంలో సైబర్ నేరాలు ఏపీకే ఫైల్స్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెటింగ్ ఫ్రాడ్ అంటూ ఎన్నో రకాలుగా ఉన్నట్లు తెలిపారు. వీటన్నింటితో ప్రజలు మోసపోయే అవకాశం ఉన్నందున, ఒకవేళ ఇలాంటి వాటివి మీ జీవితంలో ఎదురైతే వాటిని నమ్మవద్దని తెలిపారు. ఒకవేళ ఎలాంటి సందర్భంలోనైనా మోసపోయినట్లయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో లేదా 1930 కు సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగిన ఘటనలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, మోసపోయిన గ్రహించిన వెంటనే గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నేరాలలో ఎక్కువ శాతం డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులను బురిడీ కొట్టించే సైబర్ లో వర్క్ ఫ్రం హోం అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



ఆన్లైన్ ఆధారిత సోషల్ మీడియాలో ఈ కామర్స్ పేరుతో దుస్తులు, నగలు వివిధ అంశాలలో ఎక్కువ శాతం ప్రజలకు, కొనుగోలు చేసిన వారికి నిరాశే ఎదురవుతుందని, వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లోన్ ఆప్ ద్వారా లోన్ తీసుకునే వారికి సైబర్ క్రైమ్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఉన్న డబ్బులు సైతం తస్కరించుకుపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో ఎదురైన పలు సంఘటనలను తెలియజేశారు. లి..ఇంస్టాగ్రామ్ నందు 500 కే లాప్టాప్ అంటూ మిగిలిన డబ్బులు ఇంటికి వచ్చిన తర్వాత ఇవ్వాలి అంటూ నకిలీ బిల్లులు చూపిస్తూ బాధితుని వద్దనుండి రూ. 2000లు మోసం చేశారనీ తెలిపారు. లి..ఇన్స్టాగ్రామ్ లో విలువైన బహుమతులు అందజేస్తామని ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాధితుని వద్ద నుండి విడుదలవారీగా 60 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించారు. తిరిగి వారికి ఎలాంటి బహుమతులు అందజేయలేదు. లి..తెలియని అప్లికేషన్లను ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవడం వల్ల వారి ఫోన్ డేటా సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి తిరిగి బెదిరించే అవకాశాలు, సందర్భాలు ఎదురయ్యాయి అని తెలిపారు.

## రాష్ట్రంలో 12వ షోరూంను ప్రారంభించిన ఫెనెస్టా



**హైదరాబాద్, మార్చి 28 (ప్రజా దర్బార్) :** దేశంలోని ప్రముఖ విండోస్, డోర్స్ బ్రాండ్ అయిన ఫెనెస్టా తెలంగాణలో తన ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు జడ్చెర్లలో కొత్త షోరూమ్ ప్రారంభించిందని ఫెనెస్టా బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ నూతన షోరూం ద్వారా స్థానిక వినియోగదారులకు ఫెనెర్జీ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు నాణ్యత కలిగిన ఫెనెస్ట్రేషన్ పరిష్కారాలను అందించే వన్-స్టాప్ షాప్ గా నిలుస్తుందని తెలిపారు. ప్రీమియం బిల్డింగ్ సొల్యూషన్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఫెనెస్టాకు కీలకమైన మార్కెట్‌గా తెలంగాణ కొనసాగుతోందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న నివాస, వాణిజ్య విభాగాల్లో ప్రపంచ స్థాయి ఫెనెస్ట్రేషన్ పరిష్కారాలను అందించాలన్న సంస్థ నిబద్ధతను మరింత బలపరుస్తుందని తెలిపారు.

# దౌల్తాబాద్‌లో ఎల్లమ్మ దేవి ప్రతిష్ట మహోత్సవాలు

**- నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు విస్తృత ఏర్పాట్లు**



**దౌల్తాబాద్ మార్చి 28 (ప్రజాదర్బార్)**మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించనున్న రేణుకా దేవి ప్రతిష్ట సిద్ధ హోమం కార్యక్రమాలు ఆదివారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమవుతున్నాయి. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 31వరకు మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాల్లో భాగంగా వివిధ శాస్త్రోక్త పూజలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గౌడ సంఘం సభ్యులు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు యాగశాల ప్రవేశంతో కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య గోమాత పూజ, గణపతి పూజ, స్వస్తి వచనము, అఖండ దీపారాధన నిర్వహించనున్నారు. అనంతరం వాస్తు పూజ, యోగిని పూజ, క్షేత్రపాలక పూజ, సర్వతోభద్ర పూజ, నవగ్రహ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. కార్యక్రమంలో భాగంగా రక్షాబంధనం నిర్వహించి, హోమాల ప్రారంభానికి మంగళకర వాతావరణం సృష్టించనున్నారు. ఉదయం 11 గంటలకు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో జలకడవలు తీసుకువచ్చి ఎల్లమ్మ తల్లికి జలాధివాసం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గ్రామ ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. భక్తులు అమ్మవారికి జలాభిషేకం చేయడం ద్వారా తమ కోరికలను నెరవేర్చుకోవాలని ప్రార్థించనున్నారు. సాయంత్రం 4 గంటలకు అగ్ని ప్రతిష్ట నిర్వహించి, గణపతి హోమం, లక్ష్మీ హోమం ఘనంగా జరగనుంది. హోమాగ్నిలో ఆహుతులు సమర్పిస్తూ భక్తులు కుటుంబ సౌఖ్యం, శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు చేస్తారు. అనంతరం మంత్రపుష్పం, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాన్ని భక్తులకు అందజేస్తారు. సోమవారం ఉదయం 8 గంటలకు మండపారాధనతో పాటు శోభాయాత్రను ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ వీధుల గుండా భక్తుల జైజైధ్వానాలతో శోభాయాత్ర సాగనుంది. ధాన్యాధివాసం, పూజారివాసం, శయనాధివాసం, పుష్పాధివాసం,



ఫలాధివాసం వంటి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ప్రతిష్టకు శాస్త్రోక్తంగా ఏర్పాట్లు చేస్తారు. అదే రోజు ఉదయం 11 గంటలకు నూతనంగా ప్రతిష్ఠించిన రేణుకా దేవి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకోనున్నారు. ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేలాది మందికి ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాల్లో భాగంగా శ్రీ రేణుక యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలకు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**హసన్ పర్తి ప్రజాధర్బార్ మర్చి 28:**పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని హనుమకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు నాలుగు నెలలైనా కూలీల వేతనాలు తమ అకౌంట్ లోని జమ కావడంలేదని కూలీలు కూలీలు ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ....ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, పనిచేసిన కూలీలకు 15 రోజులలో బిల్లులు చెల్లించాలని, కొలతలు లేకుండా కూలీ రూ.600/- చెల్లించాలని, 200 పని దినములు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు , మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేలు రజిత, తాళ్లపల్లి జయ, జోరుక మొగిలి, భారతక్క, వెంకటేశ్వర్లు, విజయ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 30 న జరిగే ఉపాధి కూలీల ధర్నాను జయప్రదం చేయండి

**గద్వాల్ మార్చ్28 ప్రజాదర్బార్:**వివిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని, ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న 2 నెలల కూలీలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30 న జరిగే ధర్నాకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జూవీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ కూలీలకు పిలుపు ఇచ్చారు. శనివారం గద్వాల మండలంలోని శెట్టి అత్కుర్, సంఘాల గ్రామాలలోని ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఉన్న చట్టబద్ధ పనిని రద్దు చేసి, కోరలు లేని వీబీజీ రామ్ జీ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత ఉపాధి హామీ చట్టం ద్వారా కనీస ఉపాధి పొంది తమ జీవితాలను నిలబెట్టుకుంటున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం పేదల నోటి కాడి కుడు లాగేయడానికి ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి నిధులను తగ్గించిందని విమర్శించారు. రాష్ట్రాలపై భారం మోపి గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నదని, పేదలకు అన్యాయం చేసే ఈ బిల్లు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే శెట్టి అత్కుర్ సంఘాల గ్రామాలలోని ఉపాధి కూలీలకు 2 నెలల కూలీలు పెండింగ్లో ఉన్నాయని, పని ప్రదేశాలలో సైతం ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కూలీలు గ్రామం నుండి రెండు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్తున్నప్పటికీ ఎటువంటి ప్రయాణ భత్యం చెల్లించడం లేదన్నారు. కూలీలకు నెలల తరబడి



డబ్బులు ఇవ్వకపోతే ఏ విధంగా పనిచేస్తారని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే ఉపాధి పనికి సరిపడ నిధుల కేటాయించకుండా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కొంతమంది కూలీలకు ఫోటో క్యాప్చర్ రావడం లేదని ,దీనివల్ల కూలీలు పనిచేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం భూమిలేని కూలీలకు 12,000 ఇస్తామని చెప్పి, అమలు చేయడం లేదన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30 తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు జిల్లాలోని ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, ఉపాధి కూలీలు సవారన్న, చిన్న హనుమంతు, రాజయ్య, సునీత, లక్ష్మి, జయమ్మ, మహేశ్వరి, యశోద, మహేష్, రాజేశ్వరి, రాము తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో విజయవంతంగా భారీ మెగా వైద్య శిబిరంలి









**జగిత్యాల, మార్చి 28,(ప్రజాధర్బార్)**జగిత్యాల పట్టణం లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జశెట్టి రాంవెల్ గాంధీనగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వంద రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య శాఖ అధికారి సూచనల మేరకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జశెట్టి రాంవెల్ గాంధీనగర్, జగిత్యాల లో 2026 మార్చి 28 శనివారం రోజున స్పెషలిస్ట్ డాక్టర్లచే క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉదయం 9:30 గంటలకి ప్రారంభించి పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి లను తెలుసుకొని వారికి అవసరమైన సూచనలు మందు గోళీలను ఇచ్చారు ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జగిత్యాల జేశెట్టి రాంవెల్‌లో భారీ మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పలు విభాగాల నిపుణ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్యుడు డా. సాయి కుమార్, ఆర్థోపెడిక్ నిపుణుడు డా. క్రిష్ణ చైతన్య, జనరల్ మెడిసిన్ వైద్యుడు, దంత వైద్యురాలు డా. లావణ్య, గైనకాలజిస్ట్ డా. రజిత, కంటి నిపుణుడు డా. వంశీ పాల్గొని రోగులకు సేవలందించారు. అలాగే ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ బొల్లారపు స్వప్న, గిరిధర్, 32వ వార్డ్ కౌన్సిలర్ బదుగు రాజేందర్ హాజరై శిబిరాన్ని పర్యవేక్షించారు. యూ పి హె ఛ్ సి సిబ్బంది, ఆర్‌పీలు, ఆశా వర్కర్లు సమన్వయంతో శిబిరాన్ని సజావుగా నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో మొత్తం 167 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించారు. అందులో 28 మందిని మెరుగైన వైద్య సేవల కోసం యం సి ఏచ్ కేంద్రానికి రిఫర్ చేయడం జరిగింది. స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని వైద్యుల సేవలను పొందడం విశేషం. ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో ఎంతో దోహదపడతాయని అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం





**ప్రజా సచౌటుప్పల్ మార్చ్ 28 (ప్రజా దర్బార్ )** చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ అధ్యక్షతన నిర్వహించిన వార్షిక బడ్జెట్ సమావేశం విజయవంతంగా ముగిసింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 54 కోట్ల 75 లక్షల బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, కౌన్సిల్ ఆమోదం పొందింది. సమావేశంలో చర్చించిన కీలక అంశాలు: లి తాగునీటి సమస్య పరిష్కారం: అమృత్ మిత్ర ప్రాజెక్ట్ కింద చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తద్వారా పట్టణంలో ఉన్న నీటి కొరతను తీర్చాలని కౌన్సిలర్లు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. లి స్వచ్ఛ భారత్ నిధులు: స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేటాయించిన బడ్జెట్‌ను ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి మరియు పట్టణ పారిశుధ్య మెరుగుదలకు వినియోగించాలని తీర్మానించారు. లి వేసవి కార్యాచరణ: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ అభివృద్ధికి కావలసిన అదనపు నిధులను మంజూరు చేయించుకుంటామని హామీ ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వేసవి తాగునీటి ఇబ్బందులను అధిగమిస్తామని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి వరలక్ష్మి బడ్జెట్ సంబంధించిన కాపీలను చదివి వినిపించడం జరిగింది. వీరితో పాటు ఏఈ నితీష్ కుమార్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మస్యల పరిష్కారమే లక్ష్యం

# కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలి

**- బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబు**




**ఉప్పునుంతల(ప్రజా దర్బార్) మార్చి 28** శనివారం నాడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబు వారు మాట్లాడుతూకస్తూర్బా గాంధీ విద్యాలయాలపై పర్యవేక్షణ పడకేయడంతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రత్యేక అధికారులులి తేదీ 27/03/2026 న సమయం రాత్రి 7 గంటల 15 నిమిషాలకు కస్తూర్బా గాంధీ విద్యాలయ విద్యార్థులను ఆ పాఠశాల నుండి ఉపాధ్యాయురాలు అందాజా 20 మందికి పైగా విద్యార్థులను ఆర్టీసీ బస్సులో తరలించుకుపోయారు ఈ విషయమై విద్యార్థి సంఘం నాయకులు అక్కడి సిబ్బందిని అడగగా ఉప్పునుంతలలో జరిగే ఉత్సవాలకు , ప్రత్యేక అధికారి పంపిస్తున్నట్లుగా వారు పొంతన లేని సమాధానం చెప్పారన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నా ప్రత్యేక అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉండడానికి కారణం పై అధికారుల పర్యవేక్షణ లోపమే పదవ తరగతి పరీక్షలు నడుస్తున్న తరుణంలో విద్యార్థులు చదువుకోవాలని చెప్పే ఉపాధ్యాయులు సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా ఉ ఒడడాన్ని బిఎస్ఎఫ్ అచ్చంపేట తాలూకా అధ్యక్షులు కాంపల్లి ఆంజనేయులు తప్పు పట్టారు. తక్షణమే పాఠశాల ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ , మనీష్ పాల్గొన్నారు.



# రేపు బహిరంగ సంత వేలం పాటలు

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 28:**బూర్గంపహాడ్ మండలంలో మోరంపల్లిబంజర్, సారపాక పంచాయతీల్లో 2026-2027 ఆర్థిక సంవత్సరాలకు గాను వారాంతపు సంత వేలం పాటలకు సంబంధించి సోమవారం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆయా పంచాయతీల సర్పంచ్లు బొర్రా సుభద్ర, గుగులోత్ కిషోర్నాయక్లు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

మోరంపల్లిబంజర్ పంచాయతీలో సోమవారం ఉదయం 11 గంటలకు, సారపాక పంచాయతీ కార్యాలయంలో 10 గంటలకు సంత వేలం పాటలు ఉన్నతాధికారుల సమక్షంలో జరుగుతాయని, నిబంధనలకు అనుగుణంగా జరిగే వేలం పాటలకు పాటదారులు సకాలంలో హాజరవ్వాలని పూర్తి వివరాలకు పంచాయతీల్లో సంప్రదించాలని వారు కోరారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక



# బుద్ధవనం ను సందర్శించిన ప్రపంచం బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు







**నాగార్జునసాగర్,(ప్రతినిధి) మార్చి, 28 (ప్రజాదర్బార్)**నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని శనివారం నాడు ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు సందర్శించారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంక బుద్ధ శాసన మత సాంస్కృతిక శాఖ మంత్రి హెనిడుమ సునీల్ సెనెవి విజయ విహార్ అతివృహానికి చేరుకోగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, టూరిజం హోటల్స్ జనరల్ మేనేజర్ నాదన్, మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 22 దేశాలకు చెందిన ప్రొఫెసర్లు, బౌద్ధ భిక్షువులు, బౌద్ధ నిపుణులు బుద్ధవనం చేరుకోగా ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులకు టిబెట్ సంప్రదాయ పద్ధతిలో వాయిద్యాలతో స్వాగతం పలికారు. బుద్ధ వనములో బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలు ఘటించిన అనంతరం మహాస్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం పలు దేశాలకు చెందిన బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో చాటింగ్ చేస్తూ ధ్యానం చేశారు. అనంతరం తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునకొండ మ్యూజియం చేరుకోగా మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఈ బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. నాగార్జున కొండపై పునర్ నిర్మించిన అశ్వమేధ యజ్ఞశాల, గౌతమ బుద్ధుని ధాతువులు లభ్యమైన మహాస్తూపము, శ్రీలంక దేశానికి సంబంధించిన సింహాల విహారము ను సందర్శించారు. నాగార్జునకొండ మ్యూజియంలో నాగార్జునకొండ మ్యూజియం లో బుద్ధ ధాతువులను దర్శనం చేసుకుని వందనం చేసుకున్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు,నాగార్జున కొండ, బుద్ధవనం విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీలంక మంత్రి హెనిడుమ సునీల్ సెనెవి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొని ఉన్న యుద్ధ వాతావరణం లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ బుద్ధవనం నిర్వహించిన సదస్సు ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇవ్వడం ఆ సదస్సులో తాను పాల్గొనడం నిజముగా తనకెంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. యుద్ధ సమయంలో ఇటువంటి శాంతి సదస్సులు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. భారతదేశానికి శ్రీలంకకు గతంలోనే మైత్రి సంబంధాలు ఉన్నాయని వాటిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రముఖ బౌద్ధ గురువు వియత్నాం బౌద్ధ సంఘం ఉపాధ్యక్షులు తోచ్ నట్, గగనమాలిక్ ఆధ్వర్యంలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య చెరువతో ఇటువంటి శాంతి సదస్సు ద్వారా భవిష్యత్తులో ఎంతో మార్పు రాగలదని ఆకాంక్షించారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ టూరిజం మాజీ సీ.ఎం.డి,బుద్ధవనం గైడర్ చెన్నూరు ఆంజనేయ రెడ్డి, తెలంగాణ టూరిజం ఏజీఎం జంగయ్య, పెద్ద ఊర తాసిల్దార్ శ్రీదేవి, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, బుద్ధవనం ఆర్ట్స్, ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు తదితరులు ఉన్నారు. ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధుల సాగర్ సందర్శన సందర్భంగా సాగర్ సిఐ శ్రీను నాయక్, హాలియా సీఐ సతీష్ రెడ్డి ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లను చేశారు.

## పీపీఎస్ మోటార్స్‌లో కొత్త రెనాల్ట్ డస్టర్ విడుదల




**హైదరాబాద్, మార్చి 28 (ప్రజా దర్బార్) :** ప్రముఖ ఆటోమొబైల్ రిటైల్ సంస్థ పీపీఎస్ మోటార్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సరికొత్త రెనాల్ట్ డస్టర్‌ను ఘనంగా విడుదల చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నగరంలో ఈ ఆవిష్కరణ ఆటోమొబైల్ రంగంలో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు. పీపీఎస్ మోటార్స్ ద్వారా ఈ వాహనం ఆవిష్కరణ కావడం మార్కెట్‌లో కంపెనీ స్థాయిని మరింత బలపరుస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నట్లు చెప్పారు. మార్చి 31 వరకు ఆర్-పాస్ ప్రీ-బుకింగ్ ద్వారా బుకింగ్ జరుగుతాయని చెప్పారు. దే శవ్యాప్తంగా డిస్పాచ్‌లు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని తెలిపారు. కొత్త రెనాల్ట్ డస్టర్ ఆధునిక ఆర్.జి.ఎం.పి ప్లాట్‌ఫారమ్‌పై నిర్మించబడగా, శక్తివంతమైన పనితీరు, మెరుగైన రైడ్, హ్యాండ్లింగ్, అధిక గ్రౌండ్ క్లియరెన్స్‌తో నిజమైన ఎస్‌యూవీ అనుభూతిని అందించనుందని తెలిపారు. టర్బో టీసిఇ 160 ఇంజిన్ 163 పీఎస్ శక్తి, 280 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తూ, 6-స్పీడ్ మాన్యువల్, డీసీటీ గేర్‌బాక్స్ ఎంపికలతో లభిస్తోందన్నారు.

# మత్తు పదార్థాలపై నిఘా పెంచాలి......

-రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేయాలి......

-రోడ్డు ప్రమాదాలను నివారించాలి..

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్......





**మెదక్ ప్రతినిధి, మార్చి 28:( ప్రజాదర్బార్)**రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల నిర్మూలనపై సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.రోడ్ల పై పెండింగ్ లో ఉన్న సి సి కెమెరాలు సిగ్నల్స్ విద్యుత్ దీపాలు సైన్ బోర్డులు, గుంతలు పూడ్చి పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు.విద్యాసంస్థల్లో, కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్ల పై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు.మత్తు పదార్థాలపై నిఘా పెంచాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువకులు భవిష్యత్తు కోల్పోకుండా చూడాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించవచ్చని, విద్యాలయాల్లో,మెడికల్ షాపుల్లో, పరిశ్రమలలో నిరతరం మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. మత్తు తో జీవితాలు చిత్తు అయిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి కుటుంబాలే టార్గెట్ ..!

- పేద ప్రజలను ప్రలోభపెడుతున్న ఫైనాన్స్ కంపెనీలు..!

- ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.

- జనగాం రాజ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు



**హుస్నాబాద్ మార్చి 28** ప్రజాదర్బార్రెక్కడితే గాని డొక్కాడని పేద ప్రజల ఆపదలు అవసరాలు ముట్టకూడని మురికి ముట్టేలాచేస్తున్నాయి తొక్కకూడని గడప తొక్కేలా చేస్తున్నాయి ఎవ్వరికీ ఏ ఆపద ఎప్పుడు వస్తుందో ఎవ్వరికి ఎట్లా తెలుస్తుంది...తెలిసో తెలియకో పేద ప్రజలు వస్తువుతీసుకున్న డబ్బులు తీసుకున్న బ్యాంకు లతో ఒప్పందం చేసుకోని క్రిమినల్ నోటీసులంటూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ ఫైనాన్స్ కంపెనీ లు 5 స్టార్, బజాజ్ మరియు ఇతరత్రా ఫైనాన్స్ కంపెనీ ల ద్వారా లోన్స్ తీసుకొని నానా ఇబ్బందులు పడుతూ నెల నెలా అధిక వడ్డీలను కడుతూ ఇంట్లో భార్య పిల్లలకు బుక్కెడు బువ్వ పెట్టక పోయిన వారి నెల వారి ఫైనాన్స్ చిట్టీ కట్టి తీరాలి లేకపోతే హా ఫైనాన్స్ కంపెనీ ల వారి చిత్ర హింసల చావు అంచులకు పోయేలాగా వేదిస్తుంటే ఆత్మహత్య శరణ్యశీ అనే విదంగా వేధింపులు ఉన్నాయ్..ఇలా పేదల ను ప్రలోబ పెట్టిఅర్ధన్తరంగా ప్రాణాలు తీసుకునేలా వేదిస్తు భవిష్యత్తు "ప్రశ్నర్ధకం"గా చేస్తున్న ఆయా కంపెనీ ల ఏజంట్ లకు 5 స్టార్, బజాజ్ మరియు ఇతరత్రా ఫైనాన్స్ కంపెనీలా పై పోలీసులు మరియు ఉన్నత అధికారులు ద్రుష్టి పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ కోరారు.

# తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..



**కుల్కచర్ల,మార్చి 28(ప్రజాదర్బార్ )**వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో సిసి రోడ్డు పనులను డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ స్థానిక సర్పంచ్ వార్వాల అంజిలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం తమ లక్ష్యమని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం ద్వారా కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలుగుతాయని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి అభివృద్ధికి భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకం మొగులయ్య, మాజీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, బండవెల్కిచర్ల సర్పంచ్ శ్రీనయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ రెడ్డి, రామచంద్రనాయక్, రామచంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజాదర్బార్)**పట్టణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, త్రాగునీరు సరఫరా సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీరు సరఫరాలో ఇబ్బంది కలగకుండా అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, పట్టణాలు అపరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుండదని, కచ్చితంగా ప్రతి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పట్టణానికి ఆదాయాన్ని సమకూర్చే పన్నులను కూడా సకాలంలో వసూలు చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రభుత్వం సూచించిన విధంగా కచ్చితంగా అమలు చేసి ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేసి పట్టణాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ మరియు చేర్యాల మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# గోడకొండ్లలో రెస్టారెంట్ల దౌర్జన్యం పరాకాష్ట... అర్ధరాత్రి అయినా మూతపడని దుకాణాలు!

- కస్టమర్లకు నరకయాతన... కనీస సౌకర్యాలు లేవు -- అడిగితే దుర్భాషలు, బెదిరింపులు!

- అధికారులు మౌనం ఎందుకు? ఎవరి ఆశ్రయం ఈ అక్రమాలకు?



**చింతపల్లి, మార్చి 28 (ప్రజాదర్బార్):**చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ ప్రాంతం ప్రస్తుతం "రెస్టారెంట్ అరాచకాలకు కేంద్రంగా" మారిందనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్ధరాత్రి 12 గంటలు దాటినా మూతపడని రెస్టారెంట్లు చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నా... సంబంధిత అధికారులు మాత్రం కనీస స్పందన కూడా ఇవ్వకపోవడం ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు రగిలిస్తోంది.స్థానికుల మాటల్లో చెప్పాలంటే, "ఇది వ్యాపారం కాదు... బహిరంగంగా జరుగుతున్న నియంత్రణలేని దౌర్జన్యం" అని విమర్శిస్తున్నారు.

# లోక్ అదాలత్ ద్వారా వన్ టైం సెటిల్మెంట్ చేసుకొని లబ్ది పొందాలి







**సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజాదర్బార్)**లోక్ అదాలత్ ద్వారా వన్ టైం సెటిల్మెంట్ చేసుకొని లబ్ది పొందాలని జిల్లా జడ్జి కే.సాయి రమాదేవి కక్షిదారులకు సూచించారు. శనివారం జిల్లా కోర్టు హాల్లో జిల్లా జడ్జి లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి లోక్ అదాలత్ ల ద్వారా పరిష్కరించుకోవడానికి వీలున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలు తదితర కేసులను కక్షిదారుల సమ్మతితో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గం రాజ మార్గం అని, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బాధ లేకుండా లోక్ అదాలత్ ద్వారా వెంటనే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉన్నదని తద్వారా కక్షిదారుల సమయం వృధా అవ్వడమే కాకుండా లబ్ది కూడా సత్వరమే జరగడంతో లబ్ది కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మొదటి లోక్ అదాలత్ కార్యక్రమం కోసం జిల్లా కోర్టులో ఏడు బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాల కోర్టులలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక, కబరస్తాన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 28:**మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో ముస్లీంల స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డు, కబరస్తాన్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఐటీసీ సీఎస్ఆర్ నిధులు రూ.30లక్షలతో చేపట్టే నిర్మాణ పనులకు సర్పంచ్ బానోత్ సరోజ శనివారం శంకుస్థాపన చేశారు. ముస్లీంల ఇబ్బందులను గమనించి సీఎస్ఆర్ నిధులతో ఈ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఐటీసీ మేనేజర్ విశ్వనాథం, బీఆర్ఎస్ నాయకులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, దారం కృష్ణారెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు మేడగం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు బుస్కాని నరేష్, ఇమడబత్తిన రామకృష్ణ, ఎడమకంటి పిచ్చిరెడ్డి, యారం వెంకట్రామిరెడ్డి, మొండెద్దుల వెంకటేశ్రెడ్డి, బానోత్ రామదాసు, మాజీ సర్పంచ్ బానోతు కృష్ణ, నాగిరెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, నరేశ్రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డిగూడాలో సీతారాముల కళ్యాణ వైభవం



**చేవెళ్ల/శంకర్ పల్లి,మార్చి 27 (ప్రజాదర్బార్):** రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలంలోని లక్ష్మారెడ్డిగూడా గ్రామ పంచాయతీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుని భక్తులతో కళకళలాడింది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని దర్శించుకున్నారు. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండి

# సురక్షితంగా గమ్యం చేరండి : వైరా ఏసీపీ సారంగపాణి



**చింతకాని ప్రజా దర్బార్ మార్చ్ 28...(ప్రతినిధి)**ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్నినివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన మూడోవ విడత "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామంలో సర్పంచులు, స్థానిక ప్రజలు,వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహన డ్రైవర్లకు అఖిల కంటి ఆసుపత్రి వైద్య బృందంతో కంటి చూపు పరీక్షలు నిర్వహించారు .అనంతరం ఏసీపీ మాట్లాడుతూ..రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో ఆదర్శ జిల్లా గా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు



పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వైరా సీఐ వై వెంకటప్రసాద్ తాసిల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై వీరేందర్ మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;** మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం16వ విడత సామాజిక తనిఖీ లో భాగంగా మొత్తం ఈజీఎస్ లో 404పనులకు గాను మొత్తం ? 3.29 కోట్లకు ఖర్చు చేయగా పంచాయతీ రాజ్ 54 పనులకు గాను (పంచాయతీ రాజ్ ) ?2.07 కోట్లు మొత్తం 5.37 కోట్లకు ఖర్చు చేయగా, ఇట్టి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించి, ఖర్చు చేసిన వాటికి సంబంధించిన ప్రజా వేదిక ఎంపీడీఓ అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొసైడింగ్ అధికారి శిరీష , ఎంపీడీవో మాల్సూర్, పంచాయతీరాజ్ ఏఈ లావణ్య యామిని కోదాడ క్లస్టర్ ఏపీడి లచ్చిరామ్ నాయక్, రవీందర్ ఎస్ ఆర్ పి రామకృష్ణ జే క్యూ సి, రవీందర్ ఏపీ, శ్రీనివాస్ , ఈసీ సురేష్, సతీష్ అంజిరెడ్డి టి ఏ లు విజయ్, కృష్ణ సి ఓ ఏ ఎస్, దున్న శ్రీను మరియు ఇతర గ్రామ సర్పంచులు, ఉమా, ప్రత్యూష, సతీష్ ఇంకా ఇతర పంచాయతీ కార్యదర్శులు, వెంకన్న, వెంకటేశ్వర్లు, స్వరూప, పద్మ ఇంకా ఇతర ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంకా సోషల్ ఆడిట్ , డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు. బు స్స చంద్రయ్య

**ప్రజా దర్బార్ బొమ్రాస్పేట్ 28 మార్చ్** -/ ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని నెలకు 18000 ఇవ్వాలని తదితర డిమాండ్లతో చలో ఇందిరా పార్క్ ఆశా కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అని చెపుతూ నిర్బంధాన్ని ఉపయోగించడం చాలా దుర్మార్గం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు ఆశా కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తుంటే రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయలు నెలకు ఇస్తామని తన మెనీ పోస్టులు పొందుపరచడం జరిగింది కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చిన మాట ప్రకారం 18 వేల రూపాయలు




ఇవ్వాలని ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య యుతంగా పోలీసులతో రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేయడం అన్యాయం ఉద్యమాలను నిర్బంధంతో ఆపలని చూస్తే ఉ ద్యమాలు ఉవ్వెత్తున జరుగుతాయి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రం వద్ద ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 28.** టేకుమట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పదవ తరగతి పరీక్షల సందర్భంగా, పరీక్షా కేంద్రం వద్ద బాలికలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్‌ను పూర్తిగా అరికట్టాలనే ఉద్దేశంతో టేకుమట్ల ఎస్సై అమూల్యా సాధారణ మహిళ వేషధారణలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులతో కలిసి ఉండి పరిస్థితులను నిశితంగా పరిశీలించారు.పరీక్షా కేంద్రం పరిసరాల్లో అల్లరి చేసే యువకులు ,అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, బాలికలు నిర్భయంగా పరీక్షలు రాసేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఎస్సై అమూల్య మాట్లాడుతూ విద్యార్థినుల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత అని, పరీక్షా కేంద్రాల వద్ద ఈవ్ టీజింగ్,




వేధింపులు, అనుచిత ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలు ధైర్యంగా చదువుపై దృష్టి పెట్టి పరీక్షలు రాయాలని సూచించారు.

# ఘనంగా పెద్దతల్లి సరువుల ఊరేగింపు జాతర



**అన్నపురెడ్డిపల్లి, మర్చి 28 (ప్రజాదర్బార్ ):**-ఆదివాసి నాయకుపోడు ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లి జాతర గత ఐదు రోజులు నుండి అన్నపరెడ్డిపల్లి మండల పరిధిలోరాజపురం గ్రామంలో ఎంతో ఉత్సాహంగా జరుగుతుంది.బియ్యం ఓడి కట్టుట,బూడిద పట్నం,పలు కార్యక్రమాలు చేసుకుంటూ శనివారం పెద్దతల్లి అమ్మవారి సరువుల ఊరేగింపు జాతర భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



గ్రామస్తులు,మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుండాల సరువులు గ్రామంలో ఊరేగింపుగా గ్రామంలో ప్రజలు అందరు పాల్గొని ఆలయం దగ్గర ఉన్న పందిర్లు ఎక్కించారు.ఈ కార్యక్రమంలో రాములు, రంగ,కన్నయ్య, అర్జయ్యనాగరాజు ,నరసింహారావు,బాలు,రాజా,సీతయ్య,భద్రయ్య,పకీరు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులకు మజ్జిగ పంపిణ

### -శ్రీరామ భక్తులకు హాలియా ముస్లీం సోదరుల శుభాకాంక్షలు

**హాలియా (ప్రతినిధి) మార్చి 28(ప్రజాదర్బార్):**-నల్గొండ జిల్లా హాలియా పట్టణంలో శ్రీ రామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారామ కళ్యాణం ఉరేగింపు ర్యాలి లో అధిక సంఖ్యలో పాల్గొన్న రామ భక్తులకు, కోలాట బృందానికి అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా మైనారిటీ సోదరులు శుభాకాంక్షలు తెలుపుతూ మజ్జిగ పంపీణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలి ముందుగా భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీరామ నవమి జరుపుకుంటున్న పట్టణ ప్రజలకు రామ భక్తులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ప్రజా నాయకులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.





# పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయండి : పిడి శిరీష. నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిస్తునందున పెండింగ్ లో ఉన్న మెటీరియల్ కాంపోనెట్ పనులు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి శిరీష అధికారులను ఆదేశించారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. సామాజిక తనిఖీ ప్రజా వేదిక ద్వారా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పెనాల్టీ గా రూ.16,000/- రికవరీ గా రూ.1,31,255/- లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ యల్.మల్సూర్, నడిగూడెం,ఎక్లాస్ ఖాన్ పేట సర్పంచులు దున్నా శ్రీనివాస్, నరసింహారావు,కోదాడ క్లస్టర్ ఏ.పి.డి యామిని,పిఆర్ ఏఈ కే.లావణ్య,అంబుడ్స్ వెమెన్




లచ్చిరాంనాయక్ ,యస్ ఆర్ పి నరేందర్,ాజ అధికారి రామకృష్ణ,ఏపీఓ రవి నాయక్,ఈసీ శ్రీనివాసు, టి ఏ లు పంచాయతి కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ ప్రోగ్రాం.. ఉత్తుత్తి ప్రోగ్రాం గా మారింది

### - వయోజనులకు చదువు చెప్పకుండానే పరీక్షలు ఎలా నిర్వహిస్తారు!

జయశంకర్ జిల్లాలో ఉల్లాస్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కూలింగ్ ప్రోగ్రాం నిరుపయోగంగా మారింది ప్రభుత్వము ఎన్ ఐ ఓ సి ఉల్లాస్ ప్రోగ్రామును చేపట్టినప్పటికీ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరగాల్సిన ప్రోగ్రాం ను పూర్తిగా చేపట్టలేదు అలాగే ఈ ప్రోగ్రాం లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక చూపాల్సిన అవసరం ఉండగా జిల్లా కోఆర్డినేటర్ ను నియమించకుండా కేవలం ఉల్లాస్ ప్రోగ్రాము‌ను నీరుగార్చారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం వయోజనలను నిరీక్షణ నుండి అక్షరాస్యులుగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ప్రభుత్వము ఉల్లాస్ ఎన్ఐఓస్ పథకాన్ని రూపొందించింది. అందులో భాగంగా ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా మెటీరియల్తో పాటు జిల్లా కోఆర్డినేటర్ ను నియమించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదు అదేవిధంగా మార్చి 29 ఆదివారం వయోజనులకు పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు చేసినప్పటికీ ఉల్లాస్ యాప్ లో ఎవరిని చేర్చాలని సందేశం ఏర్పడింది అలాగే డిఆర్డిఏ ద్వారా స్వయం సహాయక గ్రూపుల సభ్యులకు పేర్లు నమోదు చేసి నామమాత్రంగా పరిశీలన నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాక ఎందుకు సంబంధించిన నిధులు గ్రాండ్ విడుదలైనప్పటికీ అధికారులే కార్ చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే చరచూపి ఎన్ఐఓస్ ఉల్లాస్ పథకం పకడ్బందీగా నిర్వహించేందుకు కోరుతున్నారు.

# గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి..

### - పటేల్ చెర్వు తండా సర్పంచ్ శాంతి తులసీరాం నాయక్

**కుల్కచర్ల,మార్చి 28(ప్రజాదర్బార్ )**గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పటేల్ చెర్వు తండా సర్పంచ్ శాంతి తులసీరాం నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెర్వు తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంచి కుంట తండాలో నెలకొన్న నీటి సమస్యను గ్రామ సర్పంచ్ శాంతి తులసి రాం పరిష్కరించారు. వేసవికాలంలో తండా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేలా ముందస్తు చర్యగా కొత్త బోర్ వెల్ డ్రిల్లింగ్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి తులసి రామ్ మాట్లాడుతూ... తండా ప్రజలకు ఎలాంటి



నీటి కొరత లేకుండా చేయడం తమ ప్రాధాన్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, తండా వార్డ్ మెంబర్ నీల బాయి, తండా పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 4వ బ్రాంచి ప్రారంభోత్సవం

**అల్వాల్, మార్చి 28 (ప్రజాదర్బార్):** అల్వాల్ పట్టణ పరిధి ముత్యంరెడ్డి నగర్‌లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 4వ బ్రాంచ్‌ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ జాయింట్ సెక్రటరీ రెన్షి కీర్తన్ కొంద్రు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, నేటి సమాజంలో యువతకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ముఖ్యంగా మహిళలు, యువత స్వీయరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. అకాడమీ స్థాపకులు, ఛైర్మన్ మాస్టర్ నాని పులగర అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలతో ఈ శాఖను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు.



ఈ అకాడమీ ద్వారా భవిష్యత్తులో ప్రతిభావంతులైన క్రీడాకారులు తయారై రాష్ట్రం, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన చెందిన వెంకటయ్య కుటుంబానికి. ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ నాయకులు

**ఆమనగల్ ప్రతినిధి మార్చి 28 ప్రజా దర్బార్**ఆమనగల్ మున్సిపాలిటీ లోనే మిఠాయిపల్లి పదో వార్డుకు చెందిన వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ నాయకులు అందరూ కలిసి వారి కుటుంబానికి 46 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా ఉప్పల ట్రస్ట్ నిర్వాహకులు ఆ కుటుంబానికి మూడు వేల రూపాయలు అందజేశారు అదేవిధంగా కార్యక్రమంలో జగదీష్ మాజీ సర్పంచ్ పర్వతాలు నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్



కంబాలపల్లి సాలయ్య ప్రజలు పాల్గొన్నారు

# మాతృదేవోభవ చారీటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**మునగాల, మార్చి 28(ప్రజా దర్బార్)**మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ, హైదరాబాద్‌కు చెందిన యశోద హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ సూర్యాపేట సంయుక్త ఆధ్వర్యంలో మునగాల మండల పరిధిలోని వెంకట్రామాపురం గ్రామంలోని పంచాయతీ భవన కార్యాలయ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పల్లెల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గుండె పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకోవడం వలన ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో సుమారుగా 200 మంది పైగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారని అన్నారు. ఇలాంటి బహుత్తరమైన విద్య శిబిరాలు నిర్వహిస్తున్న చారిటబుల్ సొసైటీ మరియు హైదరాబాదుకు చెందిన యశోద హాస్పిటల్ లైన్స్ క్లబ్ సూర్యాపేట వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి



ఇమ్మడి సతీష్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంపటి ప్రసాద్, గరినె శ్రీనివాసరావు (బుజ్జయ్య), చల్లా లక్ష్మీ నరసయ్య, పైడిమర్రి మాధవి, జగిని ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, ఉపసర్పంచ్ అందె లక్ష్మీ సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండిగారి రాములు సంతాప సభ గోడపత్రిక ఆవిష్కరణ




**తుర్కయంజాల్, మార్చి 28 (ప్రజాదర్బార్)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సంతాప సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్యదర్శి కాటం రాజ్ గౌడ్ అధ్యక్షత వహించారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రాములు సేవలను స్మరించుకోవాలన్నారు.

సిపిఐ కార్యదర్శి కాటం రాజ్ మాట్లాడుతూ, కొండిగారి రాములు ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన నిజాయితీ గల నాయకుడని కొనియాడారు. అవినీతి రాజకీయాలకు ఆయన ఎప్పటికప్పుడు ఎదురొడ్డి నిలబడి, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచి, అసెంబ్లీలో ప్రజల గొంతుకగా మారిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. ముఖ్యంగా వేలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

మార్చి 31న ఇబ్రహీంపట్నంలోని భరత్ గార్డెన్‌లో నిర్వహించనున్న సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు పార్టీలకు అతీతంగా ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. సంతాప సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శివకుమార్, పార్టీ నాయకులు శివ ప్రసాద్, భాస్కర్, ఆనంద్, రెడ్యా నాయక్, హనుమంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహణకు టిబిజికెఎస్ ఉద్యమం

- గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న రెండువేలయిల కార్మికులకు న్యాయం కావలి.
- రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 50 వేయిల కోట్ల రూపాయలను వెంట ఈ విడుదల చేయాలి.
- ఏఐటియూసీ,ఐఎన్టీయూసీ యూయూనియన్లు ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.
- ఆర్కేపి ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ మధుకుమార్, సివిల్ కార్యాలయంలో జె ఈ విజయ్ కుమారు లకు వినతిపత్రం.
- తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు మెఫిపల్లి సంపత్.






**రామకృష్ణాపూర్ మార్చి 28 (ప్రజాదర్బార్ )**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడి అనారోగ్యాలకు గురై ఇక బొగ్గు బావులలో పనిచేయడం చాతకాక సర్వీస్ ఉండగానే మెడికల్ అన్ఫిట్ ద్వారా తన వారసులకైనా ఉద్యోగం దక్కుతుందేమననే చిన్న ఆశతో మెడికల్ బోర్డుకి దరకాస్తు చేసుకోవడం జరుగుతున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం కలిసి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని,మెడికల్ బోర్డు కోసం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉద్యమం తప్పదని ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో శనివారం మందమర్రి ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రి డి వై సీఎంఓ మధుకుమార్, సింగరేణి సివిల్ కార్యాలయంలోని జె ఈ విజయకుమార్ లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత సంవత్సరం జులై, నవంబర్ నెలలలో అర్హత కలిగిఉన్న అన్ ఫిట్ చేయని యాజమాన్యం కార్మికుల కు తిరిగి మళ్ళి మెడికల్ బోర్డు నిర్వహించాలని, ఏఐటియూసి,ఐఎన్టీయూసి లు ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న కార్మికులకు న్యాయం చేయండన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 50 వేయిల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల కోసం మెడికల్ బోర్డును నిరంతరం నిర్వహించాలని, కార్మికులను వేధిస్తున్న విజిలెన్స్ చర్యలను, కార్మికుల మారు పేర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యా జమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి చేస్తున్న వ్యతిరేక చర్యలకు నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శంకర్,కన్నం రవి, నీలవేని శంకరయ్య, కత్తి శ్రీనివాస్ ఫిట్ సెక్రటరీలు ముద్దసాని కృష్ణ, నక్క శంకర్, జమదగ్ని, విద్యాసాగర్ రెడ్డి,పెంచల శ్రీనివాస్, ఈశ్వర్, సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రెటరీ దబ్బేటి సంతోష్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్, చంద్ర కిరణ్, రమేష్, రాజు, లక్ష్మికాంత్, జాడి కిషన్, రామిడి రాజన్న రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్ లో విద్యార్థులకు వ్యాస రచన, పోస్టర్ తయారీ పోటీలు




కామారెడ్డి జిల్లా దోమకొండ, మార్చ్ 28 (ప్రజాదర్బార్ )

సౌత్ క్యాంపస్‌లోని నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్ , రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాస రచన పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాప్తి, జాగ్రత్తలు అవగాహనపై వ్యాసాలు రాయడంతో పాటు, ఆరోగ్య అవగాహన , హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, యువత పాత్ర వంటి విషయాలపై ఆకర్షణీయమైన పోస్టర్లను రూపొందించారు. పోటీలను విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి మూల్యాంకనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడంతో పాటు, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ లు హరిత లక్కరాజు, డా.అంజయ్య బందెల పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మేలుకో..

# మీరు తెలుసుకోండి ఇతరులకు తెలపండి



**సబ్ ఇన్స్పెక్టర్ పి జలంధర్ రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 28 ( ప్రజా దర్బార్) పెద్దమందడి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులు పరీక్ష హాజరైన వారితో పెద్దమందడి ఎస్సై పి జలంధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు నిత్యజీవితంలో చేయవలసిన మంచి పనులు, ఇతర విషయాలపై ఆయన అవగాహన కార్యక్రమాలో మాట్లాడుతూ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలి ఇంట్లో ఉండే వృద్ధులకు మీ వంతు సహకారాన్ని అందించాలని అదేవిధంగా మీ ఇంట్లో మద్యం త్రాగే వారిని తీసుకునే జాగ్రత్తలపై ముందుగా అలాంటివారు వాహనాలు నడపడానికి అవకాశం కల్పించరాదని వారి వలన ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ప్రభుత్వం కూడా మద్యం తాగి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సమాజంలో మంచి ఆ అంశాలపై అవగాహన పెంచుకొని తోటి వారికి సహకారాన్ని అందించే అలవాట్లను పెంపొందించుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.మీరు సమాజంలో గౌరవంగా బతకాలి, పుట్టిన ప్రాంతానికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరుతూ ఉన్నత చదువులను అభ్యసించుటకు ప్రయత్నించాలి ఎన్ని ఇబ్బందులు వచ్చిన, ఇతరత్రా ఆకర్షణలకు లోను కాకుండా మీ కుటుంబాన్ని అభివృద్ధికి తోడుపాటుకు మీరు ముఖ్యమని తెలుసుకోవాని సలహా చేశారు. మీకు తెలిసిన ప్రాంతంలో చైల్డ్ మ్యారేజ్ జరుపుతున్న సమాచారం మాకు అందించాలి

హెల్మెట్ గురించి మాట్లాడుతూ తల్లిదండ్రులకు బయటకు వెళ్లేటప్పుడు చెప్పాలి రోడ్డు నియమాలు కూడ తెలియపరచాలని కోరారు.

మైనర్ బాలురు బాలికలు వెహికల్ నడపరాదు

గ్రామాలలో సమస్యలు ఏదైనా వచ్చిన ఇంట్లో సమస్య ఉన్న పోలీస్ స్టేషన్ 100 కి సమాచారం అందించాలి. సైబర్ నేరాలను అరికట్టేందుకు 1930 సమాచారాన్ని వెంటనే అందించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జైనూర్ తై బజార్ సంత వేలంలో ఉత్కంఠ

## రూ. 10.80 లక్షలకు గేడం లక్ష్మణ్‌కు హక్కులు




జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 28: మండల కేంద్రంలోని ప్రతీ గురువారం నిర్వహించే తై బజార్ సంత ఈసారి పోటాపోటీ వేలంతో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంత హక్కుల వేలాన్ని శనివారం గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించగా పలువురు వేలందారులు ఉత్సాహంగా పాల్గొని గట్టి పోటీ ఇచ్చారు.

ఉత్కంఠభరితంగా సాగిన బిడ్డింగ్‌లో గేడం లక్ష్మణ్ అత్యధికంగా రూ. 10 లక్షల 80 వేల రూపాయలకు సంత హక్కులను దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. ఈ భారీ మొత్తంతో గ్రామపంచాయతికి మంచి ఆదాయం సమకూరనుందని అధికారులు అభిప్రాయపడ్డారు. వేలం పాటను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కొడప ప్రకాష్,ఇన్‌చార్జి ఈఓ ఆనందరావు తెలిపారు. తై బజార్ సంత గ్రామ ఆర్థికాభివృద్ధికి ముఖ్య ఆధారంగా మారుతుందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముఖిద్,నాయకుడు దండుగుల మహేష్ కుమార్, పంచాయతి సిబ్బంది, వేలందారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరిలోకి దూకిన ఇద్దరి ప్రాణాలు కాపాడిన యువకులు

**లక్ష్మీదేవి పల్లి మార్చి28 ప్రజాదర్బార్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో శనివారం హృదయాన్ని కలిచివేసే ఘటన చోటుచేసుకుంది.ఆ తల్లికి ఎం కష్టం వచ్చిందో తెలియదు కాని తను ఒక్క దాన్నే పోతే బిడ్డ బాగోగులు ఎవరు చూసుకుంటారో అని అలోచించి,ఆలో చన తోనే తడవుగా భద్రాచలం గోదావరి వంతెనపై నుంచి ఓ తల్లి తన బిడ్డతో కలిసి గోదావరిలోకి దూకింది.అయితే అదృష్ట వశాత్తూ సమీపంలో ఉన్న స్థానిక యువ కులు వెంటనే స్పందించి,నీటిలోకి దిగి తల్లి–బిడ్డను రక్షించారు.ఈ సంఘటనలో ఇద్దరూ క్షేమంగా బయటపడటం ఊపిరి పీల్చుకు నేలా చేసింది.ఈ రక్షణ చర్యలో బూర్గంపాడు కు చెందిన యువకులు ముఖ్య పాత్ర పోషించారు. ధైర్యం,సమయస్ఫూర్తి వల్లే ఒక పెద్ద విషాదం తప్పిం ది.ఈ సందర్భంలో రాయల సాగర్, కొమ్ము బాలాజీ బూర్గం పాడు యువ కులకు కృతజ్ఞతలు తెలియ ఎజేశారు.

స్థానిక ప్రజలు కూడా యువకుల సేవాభా వాన్ని అభినందిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి

# జిల్లాస్థాయి స్పోర్ట్స్ సెలక్షన్






కామారెడ్డి, 28 మార్చి, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ): వైస్ చైర్మన్, మెనెజింగ్ డైరెక్టర్ (గాారు+), హైదరా బాద్ తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ వారి ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ అనుమతితో తేదీ :28.03.2026 నాడు ఇందిరా గాంధీ స్టేడియం, కామారెడ్డి జిల్లా నందు తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్ లో నాల్గవ తరగతి అడ్మిషన్స్ కొరకు జిల్లా స్థాయి సెలెక్షన్స్ ప్రక్రియ జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. ఈ ప్రక్రియలో (09) అంశాల నందు పిల్లల శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించబడినవి. ఈ పోటీల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన 25 మండలాల నుండి దాదాపు (80) మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి సామర్థ్యములను నిరూపించుకోవటం జరిగింది.

వీరిలో రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక కొరకు ఎంపిక అయిన (10) మంది విద్యార్థిని (10) విద్యార్థులు ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో SGF సెక్రటరీ. హీరాలాల్, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ SGF సెక్రటరీ, పి.వెంకట్, నాయబ్ రసూల్ క్రీడా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కమిటీ మెంబెర్స్ నిర్వహించుటకు సహకరించిన వ్యాయమ ఉపాధ్యాయులు సాయి మౌర్య , వై నర్సింహారెడ్డి, నరేష్ రెడ్డి, అనిల్ కుమార్, లక్ష్మన్ రాథోడ్, పి.అశోక్, కేసురేష్, జె మోహన్ రెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి, బి అరుణ, కే. స్వప్న , యం. విజయ లక్ష్మి, బి. రేణుక,పి సంజీవులు , జిల్లా యువజన, క్రీడల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు



కామారెడ్డి, 28 మార్చి, ( ప్రజాదర్బార్ ప్రతినిధి )

పరీక్షాకేంద్రాలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర, ఐపీఎస్ పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, కామారె డ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హై స్కూల్ మరియు జీవధాన్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు స్వయంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ గారు తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతు న్నట్లు నిర్ధారించుకొని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163163 దీమీ సెక్షన్ కచ్చితంగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని స్పష్టం చేశారు.అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసర మైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

# పారదర్శకంగా పరిపాలన సాగాలి

## వరంగల్ పోలీసు రేంజ్ నూతన కార్యాలయం ప్రారంభం



వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)28 మార్చి: హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీసు రేంజ్ పరిపాలనా కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రారంభించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. ఇకపై వరంగల్ రేంజ్ అధికారుల శాఖాపరమైన పరిపాలనా కార్యకలాపాలన్నీ ఈ భవనం నుంచే కొనసాగుతాయని స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారుల శాఖాపరమైన సమస్యలపై రేంజ్ కార్యాలయ సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలనా తీరు అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయ సూపరిం టెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహారావు, సురేంద్ర, పలువురు ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫినాయిల్ డబ్బుల తో నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



ఆర్మూర్ మార్చి 28 (ప్రజాదర్బార్ ) ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు.శనివారం నాడు ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల్ కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, మొన్న అసెంబ్లీ సమావేశాల్లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ,పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ రోజు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆధ్వర్యంలో నందిపేట్ లో పినాయిల్ బాటిల్స్ తో నిరసన తెలిపారు.మాజీ ప్రధాని దేశంకోసం ప్రాణాలను అర్పించిన మహనీయురాలు ఇందిరా గాంధీ, పేరును ఇప్ప సారా పై పెట్టదు అని చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. మహిళాలను అవమానించే విధంగా మాట్లాడటం సరికాదన్నారు అన్ని పథకాల పై ఇందిరా గాంధీ, పేరు ఉందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు ఆమె చేసిన కృషి త్యాగం వల్ల మన దేశం అభివృద్ధి చెందిందని అన్నారు.రాకేష్ రెడ్డి, గుర్తుచేసుకోవాలి మీ బీజేపీ నాయకుడు వాజపేయి, ఇందిర గాంధీ ని ఉక్కు మహిళా,దుర్గా దేవి అని పిలిచారు .ఆర్మూర్ ప్రాంతంలో ఎప్పుడు బీజేపీ ఎమ్మెల్యే ఎప్పుడు ఏమీ మాట్లాడతారో అని ప్రజలు అనుకుంటున్నారు కావున కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ఎమ్మెల్యే నోరు కడగటానికి పినాయిల్ బాటిల్స్ తో నిరసన తెలిపారు ఖబర్దార్ రాకేష్ రెడ్డి, మీరు వెంటనే మీడియా ముందుకు వచ్చి మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము . ఈ కార్యక్రమంలో నాయకులు ఇసుబ్,దమ్మాయి శ్రీను, దూడ వెంకటేష్, సర్పంచ్ సంతోష్ గౌడ్, ప్రభుదాసు ,కాంతం, చిన్నయ్య, తిమ్మల పోశెట్టి, వెల్మల్ ప్రభుదాస్, కొమిరె ముత్తెన్న, ఓంకార్ కాజవాలి ,తోట మహేష్ ,తుక్కన్న ,గాదె శ్రీన ,కొండూరు సంజీవ్ ,ఎర్రోళ్ల రవి,మేరా శ్రీనివాస్ ఫిరోజ్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్డిగారి నిఖిల్, హరీష్, సాయి ,మన్నె సాగర్ ,తమ్మల్లా దేవేందర్,తిమ్మల శివ ,ద్యావతి లింగం,మేకల గంగారెడ్డి, అరె రాజన్న ,చింతకుంట సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర భూ రీ సర్వే (నక్ష) పనులు
# వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవాని కుంట తండాలో నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్
### ఎంపిడిఓ కార్యాలయంలో నక్ష సర్వే పురోగతిని సమీక్షించిన కలెక్టర్



**వర్ధన్నపేట ప్రజాదర్బార్ మార్చి 28:** రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం మరియు యాజమాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట తండాలో వివిధ శాఖల అధికారులతో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న భూముల సరిహద్దులు, కొలతలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర భూ సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే మరియు మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హద్దులను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నక్ష సర్వే చేపట్టి భూముల హద్దులు, మ్యాపింగ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఆయా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నక్ష సర్వేను సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూమిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.

అలాగే మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 158 బ్లాకులలో 102 బ్లాకుల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగతా బ్లాకుల్లో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకం

### - బుద్ధ వనాన్ని సందర్శించిన శ్రీలంక దేశ సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిదుమ సునీల్ సేన్వి





నల్లగొండ జిల్లా ప్రతినిది మార్చి 28 (ప్రజా దర్బార్) ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకమని శ్రీలంక బుద్ధ సేన రిలీజియస్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిదుమ సునీల్ సేన్వి అన్నారు. శనివారం ఆయన తెలంగాణ రాష్ట్రంలోని, నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనాన్ని సందర్శించి మాట్లాడారు. భారతదేశంలో ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఎంతో గుర్తింపు పొందిన, ప్రాచుర్యం పొందిన బుద్ధిష్ట మాన్యుమెంట్స్ ఉండడం, ప్రత్యేకించి బుద్ధవనం ప్రాజెక్టు ఎంతో ప్రాముఖ్యత పొందిందని అన్నారు.

సమకాలీన ప్రపంచంలో శాంతి అతి ముఖ్యమన్నారు. బుద్ధిజం నుండి అనేక విషయాలను నేర్చు కోవచ్చని, శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బుద్ధ శాంతి సమావేశం తనకు ఎంతో సంతృప్తిని, విశేష అనుభవాన్ని కలిగించిందని తెలిపారు. బుద్ధవనం లాంటి ఆధునిక బుద్ధ ప్రాజెక్టులు మరియు నమూనాలను శ్రీలంకలో కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మంత్రి పర్యటనలో 21 దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులు, బిక్షుణీలు, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ఫౌండర్ మాజీ డీజీపీ శ్రీ ఆంజనేయ రెడ్డి, నటుడు శ్రీ గగన్ మాలిక్, వియత్నాం ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ తిక్నాథ్ టు, నవ నలంద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్, శాసన సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ల సంక్షేమమే క్రిస్టియన్ సొసైటీ ప్రధాన ధ్యేయం

**- పాత కమిటీ రద్దు.. నూతన కమిటీ ఎన్నిక**
**- వరంగల్ క్రిస్టియన్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు పుల్లా జగ్జీవన్ బాబ్జి**



వరంగల్ ప్రజాదర్బార్ మార్చి28: వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని చిన్న సంఘాల పాస్టర్ల సంక్షేమమే ధ్యేయంగా వరంగల్ క్రిస్టియన్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ చైర్మన్ గౌరవ అధ్యక్షుడు రేవ. పుల్లా జగ్జీవన్ బాబ్జి అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని చింతల్ లోగల సిఎస్ఐ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈసందర్భంగా సొసైటీ గౌరవ అధ్యక్షుడు పుల్లా జగ్జీవన్ బాబ్జి మాట్లాడుతూ ఇటీవల ఒకరిద్దరూ వ్యక్తులు సొసైటీ కోర్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన నూతనకమిటీ చెల్లదన్నారు. శనివారం క్రిస్టియ న్ సొసైటీ కోర్ కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఖిలా వరంగల్, వరంగల్ మండల పరిధిలోని పాస్టర్లు, వివిధ సంఘాల ప్రతినిధుల సమక్షంలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

**వరంగల్ క్రిస్టియన్ సొసైటీ నూతన కమిటీ :**
నూతన కమిటీ చైర్మన్ గా సరిగోమ్ముల దీన్ దయాల్ గౌరవధ్యక్షునిగా రేవ. పుల్లా జగ్జీవన్ బాబ్జి అధ్యక్షునిగా కేఎం శాంసన్ కార్యదర్శిగా పాస్టర్ సూర్య జడ్సన్ కోశాధికారిగా జి. సామ్యూల్ ఉపాధ్యక్షులుగా వినోద్, కొమ్ము రాజ, అరుణ్ కుమార్ వైస్ చైర్మన్ గా మహేందర్ పాల్ జెయింట్ సెక్రటరీగా భాస్కర్, ఎర్ర ఏలియా, శ్రీనివాస పాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంఎస్ సామ్యూల్ ప్రేయర్ కన్వీనర్ వస్కుల వినయ్ కోఆర్డినేటర్ గా పుల్ల మదన్ సలహాదారులుగా మట్ల రాజు, జేమ్స్, రాజు ఉప కోశాధికారిగా ఎర్ర రవిపాల్ లీగల్ అడ్వైజర్ గా ఇమ్మానుయేల్ చీఫ్ అడ్వైజర్ గా ప్రవీణ్ ప్రభు సుధీర్ సుభాష్ అయ్యగారు, శ్రీనివాస నాయక్ ఈసి సభ్యులుగా రాంప్రసాద్, అనిల్, కుమార్, జయరాజ్, సామ్యూల్, అబ్రహం లను ఎన్నుకున్నారు.

# బిర్యానీలో కవర్ల కలకలం...
## అధికారుల మౌనం ప్రజల ఆరోగ్యానికి ముప్పు






**తుర్కయంజాల్, మార్చి 28 (ప్రజాదర్బార్)**
ఆహార నాణ్యతపై నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమై మన్నెగూడలో కలకలం రేపింది. బిర్యానీ తినేందుకు వెళ్లిన ఇద్దరు కస్టమర్లకు ఎదురైన అనుభవం ఒక్కసారిగా అసహ్యానికి, ఆగ్రహానికి దారి తీసింది.

ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధి మన్నెగూడలో ఉన్న జైకా హోటల్‌లో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. బిర్యానీ ఆర్డర్ చేసి తినడం ప్రారంభించిన కస్టమర్లకు ఆహారంలో అనుమానాస్పద పదార్థాలు కనిపించాయి. వాటిని పరిశీలించగా కవర్ల ముక్కలుగా ఉన్నట్లు గుర్తించి షాక్‌కు గురయ్యారు. వెంటనే హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా, యజమాని నిర్లక్ష్యంగా స్పందించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది. తమ ఆరోగ్యంపై ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తం చేసిన కస్టమర్ల మాటలను హోటల్ యాజమాన్యం పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. వరుసగా వెలుగులోకి వస్తున్న ఘటనలు ఇదే ప్రాంతంలో గత వారం శుచి రుచి హోటల్‌లో కుళ్లిపోయిన చికెన్‌తో బిర్యానీ వడ్డించిన ఘటన వెలుగులోకి రావడం గమనార్హం. అయినప్పటికీ ఇలాంటి సంఘటనలపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. స్థానికులు ఆగ్రహంతో, ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. తుర్కయంజాల్ డివిజన్ శానిటేషన్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ విభాగం ఈ ఘటనలపై స్పందించకపోవడం పెద్ద ప్రశ్నగా మారింది. హోటళ్లలో ఆహార నాణ్యతపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైకాహోటల్‌పై వెంటనే విచారణ చేపట్టాలని, అన్ని ప్రాంతాలలోని హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హోటళ్లలో అందించే ఆహారం ప్రజల ఆరోగ్యానికి సంబంధించినది. అలాంటి ఆహారంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం ఎంత ప్రమాదకరమో ఇటువంటి ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు హోటల్ యాజమాన్యాల నిర్లక్ష్యం, మరోవైపు అధికారుల మౌనం కలిసి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని, తెలియజేశారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్



పెంచికల్ పేట్,మార్చి 28,ప్రజాదర్బార్ : కొండపల్లి గ్రామపంచాయతీలోని అరే వాడాలో చాలా కాలంగా రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో బురద, గుంటల వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ అన్నం రుక్మబాయి గణపతి వెంటనే చర్యలు తీసుకుని, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ నాణ్యమైన పనులు జరిగేలా స్వయంగా పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. మున్ముందు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ అశోక్ , వార్డు మెంబెర్ భీమేష్,నాయకులు పళ్ళెం పురుషోత్తం,కారు చంద్రు,పవన్,ప్రశాంత్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అచ్చంపేట్ లో ఘనంగా కుస్తీ పోటీలు



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 28, ప్రజాదర్బార్:
నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కుస్తీ పోటీలు ప్రశాంతంగా జరిగాయి. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి మల్ల యోధులు కుస్తీ పోటీలలో పాల్గొని కుస్తీ పట్టారు. కుస్తీ పోటీలను గెలిపించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కుస్తీ పోటీలను తిలకించారు. కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్లయోధులకు నగదును గ్రామ సర్పంచ్ సంకు లక్ష్మయ్య,ఉప సర్పంచ్ రవీందర్,నాయకులు మంద బాల్ రాం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య,గఫూర్,బంగ్లా ప్రవీన్,చాకలి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి పరీక్షా కేంద్రాలు తనిఖీ



**ఆర్మూర్ మార్చి 28 (ప్రజాదర్బార్ )** జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్, ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, బందోబస్తు, తాగునీరు, ప్రథమ చికిత్స వసతి తదితర విషయాలను గమనించారు. బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్ లో పరీక్షల నిర్వహణలో పలు లోపాలను గుర్తించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. తక్షణమే బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్ ను సందర్శించి నిర్వహణాపరమైన లోపాలను చక్కదిద్దాలని సూచించారు. విద్యార్థులు దగ్గర దగ్గరగా కూర్చుండి పరీక్షలు రాస్తున్నారని, మరో ఐదు అదనపు గదులను పరీక్షల నిర్వహణ కోసం వినియోగించాలని, సిట్టింగ్ అరేంజ్మెంట్ పక్కాగా ఉండాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని అన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు సత్యకుమారి, ఎస్.వెంకట్రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఆర్డిఓ



ఎల్లారెడ్డి ప్రజా దర్బార్ మార్చి: బంజారా సేవా సంఘం ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కోల రాములు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం 2026 ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ఆర్డిఓ చేతుల మీదుగా జరిపిం చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు కోల సేవియా నాయక్, జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు చందర్ నాయక్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గోవిందు నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, సంఘ సభ్యులు అడవి లింగాల్ బస్సీ నాయక్, పీరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన




యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 28(ప్రజాదర్బార్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తుర్కపల్లి మండలకేంద్రంలో యాదగిరిగుట్ట ఫైర్ స్టేషన్ పోలీసు అధికారులు కరుణా నర్సింగ్ హోమ్ లో ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఫైర్ సిలిండర్న్ ఎలా ఉపయోగించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదాల నుండి ఎలా తప్పించుకోవాలని వివరించారు .ఈ కార్యక్రమంలో ఫైర్ పోలీసులు వి. పాండు, జి..రవి, కె .వినయ్, ఎల్. నరేందర్, కరుణా నర్సింగ్ హోమ్ డైరెక్టర్ లయన్ ఏ. అంబటి చెన్న కిష్టయ్య ,హాస్పిటల్ సిబ్బంది హరిబాబు ప్రజాపతి, తూటి అశోక్, సంతోష్ ,భార్గవి, వాణి ,శ్రావణి, నవ్య పాల్గొన్నారు

### పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించిన సర్పంచ్



పెంచికల్ పేట్,మార్చి2 8,ప్రజా దర్బార్ : రైతులు పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి రాకేశ్ అన్నా రు. శనివారం మండలంలోని చెడ్వాయి గ్రామపంచాయతీలో సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ తో కలిసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ టీకాల కార్యక్రమన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోహా హారైతులు, పశువైద్య సిబ్బంది శివ,శేఖర్ పాల్గొన్నారు.

## శ్రీకర్ గౌడ్ జన్మదినం హెల్త్ క్యాంప్



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 28 ( ప్రజా దర్బార్) వనపర్తి జిల్లా కేంద్రంలో 23వ వార్డు కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని చింటూ యువసేన ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు కంటికి సంబంధించిన, బీపీ షుగర్, జర్నల్ చెకప్ సంబంధించి మంచి వైద్యులతో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తూ కార్యక్రమానికి యువకులు, మహిళలు, టిఆర్ఎస్ నాయకులు, పెద్ద ఎత్తున తరలి రావాలని యువసేన ఒక ప్రకటనలో కోరారు.

# ఎస్టీ కాలనీ అంగన్వాడి సెంటర్ లో ఇసి సి ఇ డే ప్రోగ్రామ్



### - హాజరైన 8 వ వార్డు కౌన్సిలర్ నల్లెల స్వాతి భరత్ కుమార్

ములుగు,మార్చి 28(ప్రజాదర్బార్): ఎస్టీ కాలనీ అంగన్వాడి సెంటర్ లో ఇసి సిఇ డే ప్రోగ్రామ్ అంగన్వాడి టీచర్ లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 8వ వార్డ్ కౌన్సిలర్ నల్లెల్ల స్వాతిభరత్, ప్రతం ఫౌండేషన్ నాగేశ్వరరావు,డి హెచ్ ఇ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ స్రవంతి హాజరైనారు.
యాక్టివిటీస్ పాటలు కథలు సృజనాత్మకత భాషాభివృద్ధి మేధోవికాసం ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడి సెంటర్లో ఒత్తిడి లేని విద్యను విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత ఒంటరి మహిళలకు కోర్సులు ఉంటాయని అవి నేర్చుకోవడానికి వారికి ఉపాధికల్పిస్తారని, సుకన్య స్కీం గురించి లేబర్ కార్డు వల్ల ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లకు 30 వేల చొప్పున ఆడపిల్లల డెలివరీ అయితే కూడా 30వేల చొప్పున వస్తాయని వివరించారు. కౌన్సిలర్ స్వాతి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కేంద్రంలో అందించే ప్రతి సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిల్లలు ఆటల ఆటపాటల ద్వారా మానసికంగా శారీరకంగా ఒత్తిడి లేని బాల్యారంభ దశలో విద్యను విద్యానభ్యసించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారనీ, చిన్న పెద్ద కండరాల అభివృద్ధి ఒత్తిడికి లోను కాకుండా ఉంటారనీ, తప్పనిసరిగా ప్రతి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని చెప్పారు.
ఈ కార్యక్రమ ంలో నల్లెల్లస్వాతిభరత్ అన్నప్రాసన చేయడం జరిగింది. పిల్లల పేరెంట్స్ వారి యొక్క ఆక్టివిటీస్ చూసి చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, టిహెచ్ఆర్ పిల్లల తల్లులు,ప్రీ స్కూల్ పిల్లల తల్లులు,గ్రాండ్ పేరెంట్స్ ,టీచర్ ఎస్ వీరలక్ష్మి, సహాయకులు నాజియా ఫర్వీన్ పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది...

## ప్రమాదంలో గాయపడిన యువకుడికి సహాయం



**శామీర్ పెట,మార్చి28(ప్రజాదర్బార్):** శామీర్ పెట డివిజన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి 108 అంబులెన్స్ సిబ్బంది సత్వర సహాయం అందించి, తమ నిజాయితీని చాటుకున్నారు. శామీర్పేట్‌వైపు వెళ్తున్న యువకుడు తూముకుంట పరిధిలో బైక్ అదుపు తప్పికిందపడడంతో తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అత్యవసర చికిత్స అందించి నగరంలోని ఆసుపత్రికి తరలించారు. అలాగే, బాధితుడి వద్దలభించిన బంగారు గొలుసు (సువ ారు రెండు తులాలు) మరియు మొబైల్ ఫోన్‌ను ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించి తమ నిజాయితీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఈఎంటీ చిత్రం రవి, పైలట్ వరప్రసాద్‌ల సేవలను కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు

# ఎమ్మెల్యేను సన్మానించిన డిపిఆర్ఓ

మహబూబ్‌నగర్ మార్చి 28(ప్రజాదర్బార్): మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఇటీవల ప్రభుత్వ విప్‌గా ఎంపికైన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా సమాచార ప్రజాసంబంధాల శాఖ డిపిఆర్ఓ అధికారి శ్రీనివాస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించి, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో సమాచార శాఖ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.
ప్రజలకు సరైన సమాచారం అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చారి తదితరులు పాల్గొన్నారు.



# వంతెన కూలీ 3 నెలలు అయిన పట్టించుకోని అధికారులు

### -నూతన వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి-కూలిన వంతెనను పరిశీలించిన బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాలమండల పరిధిలోని మునగాల శివారులో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు యొక్క కుడి కాలువపై వంతెన కూలిపోయి మూడు నెలలైనా అధికారులు పట్టించుకోవడంలేదని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఫలితంగా రైతులకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడమే కాకుండా సాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. శనివారం స్థానిక రైతులతో కలిసి కూలిపోయిన వంతెనను ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలు విన్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం డిసెంబర్ 5న వంతెన కూలిపోయిన నేటికీ అధికారులు ఆ వైపు తొంగి చూడడం లేదన్నారు. వంతెనకు ఇరువైపులా ఉన్న పంట పొలాలకు వెళ్లాలంటే సుదూరాగంగా ప్రయా ణించి చేరుకోవలసిన దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. అదేవిధంగా సాగునీటి సరఫరాలో అంత రాయాలు ఏర్పడుతున్నాయి అన్నారు. రబీ సీజన్ లో మొక్కజొన్న, జొన్న, ఆముదం, చిరుధాన్యాలను సాగు చేసే రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కుడి కాలువకు నీటిమట్టం ఎక్కువైతే వంతెన పైనుండి ప్ర వహించి గ్రామాలలోకి చేరుకుని ప్రమాదాలు జరిగే అవకాశం ఉ ందన్నారు. వర్షాకాలంలో పంటలను సాగు చేసే వ్యవసాయ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నూతన వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు రామకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు

పినపాక, మార్చి 28, ప్రజాదర్బార్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పేరంటాల చెరువు వద్ద టీజీ ఎస్పీఎఫ్ బీటిపిఎస్ యూనిట్ ఆధ్వర్యంలో “స్వచ్ఛ తెలంగాణ--క్లీన్ అండ్ గ్రీన్” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లక్రా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని, పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని ఎల్లప్పుడూ కాపాడుతుందని అన్నారు.
ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా




ఒకచోట చేర్చి సరైన విధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువుల్లో కలవడం వల్ల ఆ నీటిని తాగే జీవులు అనారోగ్యానికి గురవుతున్నాయని, భూసారం కూడా దెబ్బతింటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామం, మండలం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ ప్రాంత దినదిన అభివృద్ధి కోసం గ్రామస్తులు, అధికారులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు.

## అభిషేకం శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం



అల్వాల్, మార్చి 28 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణంలో టెంపుల్ అల్వాల్లో గల హరిదాసు మండపంలో 75వ శ్రీ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవంలో భాగంగా శనివారం స్వామివారికి అభిషేకం, సామ్రాజ్య పట్టాభిషేకంను బ్రహ్మశ్రీ మిరియంపల్లి వరుణ్ కుమార్ శర్మ గావించారు. సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సంకీర్తన సంఘ కార్యవర్గ సభ్యులు కంద కట్ల సుదర్శన్ రెడ్డి, పరాంకుశం మాధవ్, వెంకట రామచంద్రరావు, చందిల్, లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.


# మూడు నాళ్ల ముచ్చటేనా.. ప్లాస్టిక్ పాలిథిన్ కవర్ల నిషేధం..

### - అమలుకు నోచుకోని నిషేధ ఆంక్షలు - పక్కదోవ పట్టిన 30 రోజుల ప్రణాళిక - బహిరంగ ప్రదేశాల్లోనే విక్రయాలు - పట్టించుకోని అధికారులు









మంగపేట,మార్చి 28 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలు 42 శివారు గ్రామాలు ఉండగా ఎక్కడ ప్లాస్టిక్ పాలిథిన్ కవర్ల నిషేధం జరగడం లేదు. 2019 అక్టోబర్ 2 నుంచి ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసిన క్షేత్రస్థాయిలో ఏమాత్రం అమలు కావడం లేదు. అప్పటి ములుగు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఈ నిషేధం పక్కాగా అమలు చేయాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో ప్లాస్టిక్ వినుభూతం లాంటిదని దానిని పూర్తిగా 2019 అక్టోబర్ లోనే ప్రతిన బూనారు. జిల్లాలో డిపిఓ ఎంపీడీవో ఎంపీవో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పగడ్బందీగా అమలు చేశారు. ఆ సమయాల్లో మండల గ్రామస్థాయి అధికారులు ఉద్యోగులు నిత్యం పాల్గొంటూ ప్లాస్టిక్ కానరాకుండా క్షేత్రస్థాయిలో పనిచేసే సఫలీకృతమయ్యారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక కూలీలతో ఏరువేత కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి తోడు ప్లాస్టిక్ ను సేకరించి గ్రామపంచాయతీలలో అప్పగిస్తే ఎత్తు బియ్యాన్ని కూడా అందరికీ బహుమతిగా ప్రకటించడంతో ఇందులో అందరూ బాగా స్వాములై ప్లాస్టిక్ ని తీసుకువచ్చి జిపి కార్యాలయాలు అప్పజెప్పి బహుమతులను కూడా పొందారు. దీంతో అప్పట్లో ప్లాస్టిక్ కవర్ల సేకరణ కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి బస్తాలలో వాటిని చేసి పంచాయతీ కార్యదర్శులు కార్యాచరణలను అమలు చేశారు. ప్లాస్టిక్ నిషేధం ఒక ప్రతిపాదికన జరిగింది. ఇందులో అందరూ భాగస్వాములై కంకణం కట్టుకొని సఫలీకృతమైనారు. దీంతో గ్రామాల్లో ప్లాస్టిక్ కాన రాలేదు. ఈ క్రమంలో 30 రోజుల ప్రణాళికలు కూడా ఇదే అంశశీ ప్రస్తావనకు వచ్చింది. దీంతో ములుగు జిల్లా మొత్తం ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా ప్రాచుర్యం అయింది. అధికారులు అన్ని వర్గాల ప్రజలు లాస్టు జోలికి పోకుండా తయారై చేతులతో సంచులతో మార్కెట్కు వచ్చేవారు. దీంతో పర్యావరణం కాలుష్యం కొంతవరకు నివారణ జరిగింది. కానీ ఇదే క్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి బదిలీపై వేరే జిల్లాకు వెళ్లడంతో ఈ నిషేధం అటుక్కెక్కింది. మళ్లీ మొదటికి వచ్చింది. మంగపేట మండలంలోని ప్రధాన గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో వ్యాపారులు ఏ వస్తువు కొనుగోలు చేసిన ప్లాస్టిక్ కవర్ లోనే నింపి బహిరంగంగా ఇస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని మండల గ్రామస్థాయి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి వాడితే అపరాధ రుసుము వసూలు చేస్తామని అప్పట్లో హెచ్చరించారు. నిషేధం అమలులో నిర్లక్ష్యం వహించడంతో ప్లాస్టిక్ కవర్ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతుంది. ఫలితంగా మురుగు కాలువలు చెత్త కుండీలు ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లు తెప్పలుగా కనిపిస్తున్నాయి. సైడ్ కాలువల్లో పేరుకుపోయి వర్షం నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా వృధా వ్యర్థాలు వేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్లు కాలనీలలో నిలువ ఉంటున్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నీళ్ల బాటిళ్లు వినియోగిస్తూ బిస్కెట్లు సభ్యులు నూనె షాంపులు తదితర వస్తువులు ప్లాస్టిక్ తోనే లభ్యమవుతున్నాయి. వర్షాలతో సైడు కాలువల నుంచి ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లు చెరువులు కుంటలలో చేరి పర్యావరణానికి నష్టం చేకూరుస్తున్నాయి. ఉన్నత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గతంలో మాదిరిగా ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను పగడ్బందీగా నిషేధం జరిగే విధంగా చర్యలు తీసుకుని పర్యావరణాన్ని కాపాడాలని ఈ ప్రాంత పర్యావరణ ప్రేమికులు ప్రజలు కోరుతున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి ,డేగల ఆదినారాయణ. మల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ గతంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి విధించిన ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధం ప్రస్తుతం కొనసాగాలి. పర్యావరణాన్ని పరిరక్షించాలి. ప్లాస్టిక్ రహిత సమాజంగా మార్చాలి నర్రా శ్రీధర్. మంగపేట సహకార సంఘం మాజీ డైరెక్ట ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ పూర్తిగా తగ్గించాలి. వాడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరం కలిసి పని చేయాలి. అందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలి.



# తై బజార్ సంత వేలం రూ.3.17 లక్షలు

దౌల్తాబాద్ మార్చి 28 (ప్రజాదర్బార్) దౌల్తాబాద్ మండల కేంద్రంలో శనివారం తై బజార్ సంత వేలం గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ ధర రూ.3,16,000 ఉండగా, వేలంపాటలో ముక్కెర నర్సింలు రూ.3,17,000కు సంత హక్కులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ మాట్లాడుతూ పారదర్శకంగా వేలం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు నాగరాజు, ప్రవీణ్ గౌడ్, నాయకులు నర్సింలు, యేసు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com